మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 16.06.2026 | సంపుటి : 01 | సంచిక : 161 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 16.06.2026 | Volume : 01 | Issue : 161 | Pages : 12 | Cost : 2/- |







## తెలంగాణ ఉద్యమం నాలో స్ఫూర్తి నింపింది

**- జనసేన అధినేత పవన్ కల్యాణ్**

**ఢిల్లీ ,జూన్ 15 :** తెలంగాణ ఉద్యమం తనలో స్ఫూర్తినింపిందని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణ యువత బలిదానాలు తనను కదిలించాయని వెల్లడించారు. జనసేన ఆధ్వర్యంలో జాతీయ సమగ్రత కోసం సేన ప్రస్థానం పేరిట ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ నేల కోసం జనసేన తన వంతు కృషి చేస్తుందని అన్నారు.తెలంగాణ ఆవిర్భావం రోజున జనసేన ఆధ్వర్యంలో సమావేశానికి అనుమతి కోరగా మిగతా2లో...

## హైదరాబాద్ అభివృద్ధిని విస్మరించిన
# కేంద్రమంత్రి

● కెసిఆర్ కనుసన్నల్లో పనిచేస్తున్న గంగాపురం ● ఎన్‌వోసి ఇప్పించడంలో కూడా విఫలం ● ఎల్ అండ్ టికి రుణ బదలాయంపును అడ్డుకున్న పెద్దమనిషి ● అభివృద్ధి జరిగితే పుట్టగతులు ఉండవనే భయంలో బిజెపి ● మోడీ హామీల అమలుపై చెప్పండి...నేను రాజీనామాకు సిద్ధం ● మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి లక్ష్యంగా సిఎం రేవంత్ విమర్శలు




**హైదరాబాద్,జూన్ 15 :** మెట్రో విస్తరణను బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణ జరిగేచోట బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలే ఉన్నారని తెలిపారు. సమస్యలపై మాట్లాడదామంటే కేంద్రమంతి కిషన్‌రెడ్డి సమయం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సోమవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మాట్లాడాలని సూచించారు. మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి నిధులు విడుదల చేయిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. లోన్ బదిలీ కాకుండా కిషన్‌రెడ్డి వల్లే మెట్రో విస్తరణ ఆగిందని ఆరోపించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని సూచించారు. అంతా తామే భరిస్తామని.. మిగతా2లో...



## డిమాండ్ ఉన్న వరి వంగడాలకే ప్రోత్సాహం

తెలంగాణ వరి ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్
రైతులు వాటినే పండించేలా దిశా నిర్దేశం
మిల్లర్లు కొనుగోలు చేసే రకాలను పండిస్తే మేలు
ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
కేబినేట్ సబ్‌కమిటీలో డిప్యూటి సిఎం భట్టి సూచనలు

**హైదరాబాద్,జూన్ 15 :**
రాష్ట్రంలో 8 మేలురకం వరి వంగడాల సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విదేశాల్లో తెలంగాణ బియ్యానికి బాగా డిమాండ్ ఉందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. మద్దతు ధర కంటే ఎక్కువ ధర పలికే అవకాశం ఉందని వెల్లడించారు. తెలంగాణ సోనామసూరి సహా ఎగుమతులకు అనుకూలమైన వరి రకాలపై రైతన్నలు దృష్టిపెట్టాలని సూచించారు. ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.
మిగతా2లో...



## తెలంగాణలో 18 నుంచి భారీ వర్షాలు

**అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి**

**హైదరాబాద్,జూన్ 15 :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 18వ తేదీ నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.
మిగతా2లో...

## తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం

**- రాజ్‌భవన్ స్కూల్‌లో ప్రారంభించిన మంత్రి పొన్నం**



2లో

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో ప్రజలకు చేరువయ్యాం

● కొన్ని విభాగాలు ఇంకా ప్రజల్లోకి వెళ్లలేక పోయాయి
● అన్ని శాఖలు చేపట్టిన కార్యక్రమాలకు ప్రచారం కల్పించాలి
● గ్రామాల్లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి
● మీడియా, డిజిటల్ మీడియా ద్వారా చేసిన పనులకు ప్రాచుర్యం
● క్షేత్రస్థాయిలో వెళ్లని అధికారులపై చర్యలు తప్పవు
● ప్రగతి ప్రణాళికపై సచివాలయంలో సిఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్,జూన్ 15 :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలను కొన్ని విభాగాలు ఆశించినంతగా చెప్పుకోలేక పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వెంటనే అన్ని శాఖలు తాము చేపట్టిన కార్యక్రమాలకు తగినంత ప్రచారం కల్పించాలని సూచించారు. సంబంధిత ఉన్నతాధి కారులు ఆ బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. మీడియా, డిజిటల్ మీడియా ద్వారా
మిగతా2లో...

# పవన్ కళ్యాణ్‌ను ఆడిస్తున్న బిజెపి

- బిజెపి కుట్రలో పావుగా మారిన పవన్
- ఇష్టం వచ్చినట్లు తెలంగాణపై మాట్లాడితే ఊరుకోం
- పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ హెచ్చరిక



**హైదరాబాద్,జూన్ 15 :**పవన్ కళ్యాణ్ పదే పదే తెలంగాణను కించపరిచేలా మాట్లాడుతున్నారని, ఆయన వ్యాఖ్యల వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. రాజకీయాల్లో విచ్చలవిడిగా మాట్లాడటానికి ఇదేమీ సినిమా కాదని మహేష్ కుమార్ గౌడ్ హితవు పలికారు. ఈ మేరకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంపై, కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలపై కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కళ్యాణ్ స్వతహాగా మాట్లాడడం లేదన్నారు. కేంద్రంలోని మోడీ, ఇతర బీజేపీ నేతలు కించపరిచేలా స్క్రిప్ట్ ఇస్తే, దాని ప్రకారం పవన్ మాట్లాడుతున్నారు. ఆయన పూర్తిగా బీజేపీ ఆడించే తోలుబొమ్మలా మారిపోయారని దుయ్యబట్టారు. తెలంగాణ ఆవిర్భావాన్ని, రాష్ట్ర విభజనను మిగతా2లో...

## సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

ఓపెన్ కాస్ట్‌లత విస్తరణతో సంస్థకు నష్టం
సింగరేణి బకాయిలు 50వేల కోట్లు చెల్లించాలి
కార్మికుల హక్కుల కోసం హెచ్‌ఎంఎస్‌తో కలసి పోరాటం
బొగ్గుబాయిబాట కార్యక్రమంలో టిఆర్ఎస్ చీఫ్ కవిత


2లో

## ఇరాన్, అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది: ట్రంప్



**హైదరాబాద్,జూన్ 15 :**పశ్చిమాసియాలో గత నాలుగు నెలలు గా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ దేశాలు చారిత్రా త్మక శాంతి ఒప్పందానికి వచ్చాయి. దౌత్యపరమైన చర్చల అనంతరం రెండు దేశాలు తమ శత్రుత్వాన్ని వీడి, లెబనాన్ సహా అన్ని ప్రాంతాలలో సైనిక చర్యలను శాశ్వతంగా నిలిపివేయడానికి అంగీకరించాయని పాకిస్థాన్ మిగతా2లో...

## కేరళలో నిపా వైరస్ కలకలం..

**- అప్రమత్తమైన తమిళనాడు సర్కారు**




**న్యూఢిల్లీ,జూన్ 15 :**పొరుగు రాష్ట్రమైన కేరళలోని కోజికోడ్ లో నిపా వైరస్ అనుమానిత కేసు నమోదు కావడంతో తమిళనాడు ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ రాష్ట్రంలోకి వ్యాపించకుండా నిరోధించేందుకు కేరళ-తమిళనాడు సరిహద్దుల్లోని నీలగిరి జిల్లా యంత్రాంగం నిఘా మిగతా2లో...

# హైదరాబాద్ అభివృద్ధిని విస్మరించిన కేంద్రమంత్రి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్‌వోసి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా మెట్రోను తాము విస్తరిస్తామని కేంద్ర పెద్దలతో తాము చెప్పామని పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం జరుగుతోందని మెట్రోపై కిషన్‌రెడ్డి కుట్ర పన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణం ఇవ్వకపోతే కనీసం ఎన్‌వోసి అయినా ఇప్పించరా? అని నిలదీశారు. నిధులు ఇప్పించి ఎన్‌వోసి ఇస్తే శాలువా కప్పి ఆయనను సన్మానిస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డిని కేసీఆర్ తిట్టినట్లు తాను తిట్టలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేంద్రమంత్రి పనిచేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు లొంగిపోయి కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఆయన వెనుక కేటీఆర్ ఉన్నారని ఆరోపించారు. కేటీఆర్ కుట్రలకు కేంద్రమంత్రి సహకరిస్తున్నారని ఆక్షేపించారు. కేటీఆర్ కుట్రలు చేస్తుంటే.. కిషన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డికి అంత తెలివిలేదని.. కేటీఆర్ చెప్పిందే చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మెట్రోలో ప్రయాణించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచిస్తున్నారని తెలిపారు. ప్రధాని సూచనలను తాము అమలు చేయాలని చూస్తుంటే.. ఆయన ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఫేజ్-1ను కేంద్రం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఫేజ్-2 నిర్మించుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతులు, నిధులు వచ్చాయని ప్రస్తావించారు. హైదరాబాద్‌కు మాత్రం అనుమతులు, నిధులు ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. విశాఖపట్నం మెట్రో నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చారని తెలిపారు. తెలంగాణపై కేంద్రానికి ఎంత వివక్ష ఉందో ఈ విషయంలో అర్థమవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని విమర్శించారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. అయితే, ఏడాదికి రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్‌అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఆ సంస్థ ఒప్పుకోవట్లేదని వివరించారు. రూ.30వేల కోట్ల ఎల్‌అండ్‌టీ ఆస్తుల్ని రూ.15వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఎల్‌అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉంది. ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి ఎల్‌అండ్‌టీకి రూ.13,600 కోట్ల రుణాలు ఇప్పించాం. ఆ మొత్తానికి 4 శాతం వడ్డీగా రుణం ఇప్పించాం. రేవంత్‌రెడ్డిని తేలికగా పని చేయిస్తే.. తెలంగాణలో భాజపాకి ఇబ్బందులు వస్తాయని సహచర కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్‌రెడ్డి చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా.. లోన్ డబ్బులు ఎల్‌అండ్‌టీకి ట్రాన్స్‌ఫర్ కాలేదన్నారు. ఐఆర్‌ఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. తెలంగాణ నుంచి కేంద్ర క్యాబినెట్‌లో ఉన్న కిషన్‌రెడ్డికి నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ కలిసి ఆయన మెట్రో ఫేజ్-2ను అడ్డుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు కేసీఆర్ సహకరించినందుకు కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారు. అహ్మదాబాద్, విశాఖ మెట్రోలకు అనుమతులిచ్చి హైదరాబాద్‌కు ఆపారు. తెలంగాణపై కేంద్రం వివక్ష కొనసాగిస్తోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం వద్దే మెట్రో ఫేజ్-2 ఆగింది. హైదరాబాద్‌కు 2023లోనే ట్రిపుల్ ఆర్‌ను కేంద్రం ప్రకటించింది. అది ఇంకా సాకారం కాలేదు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చి నెరవేర్చలేదు. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని అన్నారు. అన్నింటికీ బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేస్తే.. మేమూ చేస్తాం అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# డిమాండ్ ఉన్న వరి వంగడాలకే ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఎగుమతి రకాల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీకి వ్యవసాయ నిపుణుల కీలక సూచనలు చేశారని తెలిపారు. ఆ 8 రకాల వంగడాలతోనే రైతులకు లాభాలు వస్తాయని వివరించారు. మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఆదరణ ఉన్న బియ్యం ఉత్పత్తిని పెంచాలని సూచించారు. రైతుల ఆదాయం పెంచే పంటల సాగును ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో రైతులకు చైతన్య సదస్సులు నిర్వహించాలని సూచించారు. రైతులకు మార్కెట్ ఆధారిత పంటల సాగుపై మార్గనిర్దేశర చేయాలని నిర్ణయించామని అన్నారు. డిమాండ్ లేని వరి రకాల సాగును క్రమంగా తగ్గించాలని చెప్పారు. వినియోగదారులు, మిల్లర్లు కోరుకునే వరి రకాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎగుమతులకు అనుకూలమైన నిర్దిష్ట వరి రకాల సాగు విస్తరణపై దృష్టి పెట్టాలని భట్టి విక్రమార్క మార్గనిర్దేశం చేశారు. వానాకాలం సాగుపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు పక్రియను కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. రైతులకు నష్టాలు రాకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల ప్రణాళిక చేపట్టాలని సూచించారు. నాణ్యమైన బియ్యం ఉత్పత్తి, నిల్వ, మార్కెటింగ్ వ్యవస్థలను బలోపేతం చేయాలని నిర్ణయించామని చెప్పారు. రైతులకు లాభదాయకమైన, ఎగుమతి అవకాశాలు ఉన్న వంగడాలపై ప్రత్యేక ప్రోత్సా హకా లని పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు, నిల్వ సదుపాయాలపై నిరంతర సమీక్షా సమావేశాలు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం

**హైదరాబాద్,జూన్ 15 :**తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం ప్రారంభమైంది. సోమవారం ఉదయం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసిన మంత్రి.. వారికి పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే విధంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. వారంలో 6 రోజులు మంచి బ్రేక్‌ఫాస్ట్ పాలు, రాగి జావాను అందిస్తున్నామని.. దాదాపు రూ.800 కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థులను ప్రైవేట్ స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్లకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ స్కూల్లో చదివితేనే ప్రభుత్వ పథకాలు అందుతాయనే రోజులు రానున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలు కావాలి కానీ ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూల్ వద్దు అనే భావన ఉందన్నారు. దాన్ని తొలగించేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు రూ.800 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కలెక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

## సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

**మంచిర్యాల,జూన్ 15 :** సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు జరుగుతున్నాయని టీఆర్‌ఎస్ చీఫ్ కవిత ఆరోపించారు. కొత్త బొగ్గు బావులు తెచ్చుకుంటే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని, మన హక్కైన డిపెండెంట్ ఉద్యోగాల కోసం రాజీలేని పోరాటం చేయాల్సి ఉందన్నారు. సింగరేణిని కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే.. వెంటనే సింగరేణికి బకాయి ఉన్న 50 వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ మైనింగ్‌ను రద్దు చేసి, ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను పెంచుతూ సింగరేణి ఉనికిని దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలో చేపట్టిన బొగ్గుబాయి కార్యక్రమంలో భాగంగా.. కాసిపేట మైన్-1ను ఆమె సందర్శించారు. నేరుగా గనిలోకి వెళ్లి కార్మికులతో మాట్లాడి, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న కష్టాలను, సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కాసిపేట నుంచే వారం రోజుల పాటు సాగనున్న ఈ 'బాయి బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా అవతరించిన టిఆర్‌ఎస్ కు సింగరేణి బిడ్డల ఆశీర్వాదం కావాలని ఆమె కోరారు. వారసత్వ ఉద్యోగాల్లో సింగరేణి కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసమే.. టీఆర్‌ఎస్, హింద్ మజ్దూర్ సభ (హెచ్‌ఎంఎస్) కలిసి పని చేస్తున్నాయని చెప్పారు. పాలసీలు రూపొందించాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంలే అధికారులకు వినతిపత్రాలు ఇస్తూ.. కార్మిక రంగాన్ని మభ్యపెడుతున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

# పవన్ కళ్యాణ్‌ను ఆడిస్తున్న బిజెపి

(మొదటి పేజీ తరువాయి)

పవన్ కళ్యాణ్ వ్యతిరేకిస్తూ మాట్లాడటం కొత్తేమీ కాదని, గతంలోనూ మోడీతో సహా బీజేపీ నేతలు ఇదే తరహాలో తెలంగాణను అవమానించారని గుర్తుచేశారు. ఎంతో మంది యువకులు ప్రాణత్యాగం చేస్తే, తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని సాకారం చేశారని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారు? ఏ సినిమాలో నటిస్తున్నారు? అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడమంటే సినిమాల్లో డైలాగులు చెప్పినంత సులువు కాదని.. నెహ్రూ, గాంధీ కుటుంబాల త్యాగాల చరిత్రను పవన్ శ్రద్ధగా చదువుకుంటే మంచిదని హితవు పలికారు. ప్రధాని మోడీ ఇవాళ రాకెట్ల ముందు నిలబడి ఫోటోలు దిగుతున్నారంటే, ఆ అంతరిక్ష రంగానికి పునాది వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తుంచుకోవాలన్నారు. పవన్ కళ్యాణ్ చాలా పెద్ద హీరో కావడానికి తెలంగాణ ప్రజలు కూడా కారణమని, ఇక్కడి ప్రేక్షకులు చూడబట్టే ఆయన సినిమాలు ఆడాయనే విషయాన్ని మరువరాదని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్‌కు అక్కడ చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని, వాటిపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో ఇంకా చాలా నేర్చుకోవాల్సి ఉంది. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదు, ఆ విషయంలో ఆయన చాలా చిన్నవాడు. అధికారం ఉందని తెలంగాణ గురించి ఎలా పడితే అలా మాట్లాడితే చూస్తూ ఊరుకోం' అని హెచ్చరించారు. రెండు రాష్ట్రాలు విడిపోయినా అన్నదమ్ములుగా కలిసి ఉండాలని తాము కోరుకుంటున్నామని, కానీ తెలంగాణలో రాజకీయ లబ్ది కోసం ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడటం సరికాదని మహేష్ గౌడ్ అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పాలన సాగుతోందని.. ఏపీ సైతం మన వైపు చూసేలా ఇక్కడ పరిపాలన ఉందన్నారు. అయితే, తెలంగాణను కించపరుస్తూ పవన్ కళ్యాణ్ ఇంతలా మాట్లాడుతున్నా.. బీఆర్‌ఎస్ నేతలు ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. వీరి మౌనం వెనుక బీజేపీ, బీఆర్‌ఎస్, పవన్ కళ్యాణ్ మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందం స్పష్టంగా అర్థమవుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు.

## అమెరికా మిస్సోరిలో కుప్పకూలిన విమానం

### - ప్రమాదంలో 12 మంది దుర్మరణం



**వాషింగ్టన్,జూన్ 15 :**అమెరికాలోని మిస్సోరీ రాష్ట్రంలో ఓ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న 12 మంది చనిపోయారు. స్కైడైవింగ్ చేసే వారిని తీసుకెళుతుండగా బట్లర్ మెమోరియల్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఈదుర్ఘటన జరిగింది. ప్లేన్ టేకాఫ్ అయిన తర్వాత రన్‌వేకు సుమారు 300 గజాల దూరంలో క్రాష్ అయింది. చనిపోయిన వారిలో 11 మంది స్కైడైవర్లు, ఒక పైలట్ ఉన్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఇరాన్, అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది: ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఆదివారం ప్రకటించారు. ఈ చారిత్రాత్మక ఒప్పందంపై వచ్చే శుక్రవారం (జూన్ 19) స్విట్జర్లాండ్‌లో ఇరు దేశాలు అధికారికంగా సంతకాలు చేయనున్నాయి. పాకిస్థాన్, ఖతార్, సౌదీ అరేబియా, టర్కీ దేశాలు ఈ శాంతి చర్చలలో కీలక మధ్యవర్తులుగా వ్యవహరించాయి. ఈ దౌత్యపరమైన ముందడుగును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతా ద్వారా ధ్రువీకరించారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు!" అని ఆయన పోస్ట్ చేశారు. అంతేకాకుండా, హర్మూజ్ జలసంధిపై ఉన్న అమెరికా నౌకాదళ దిగ్బంధనాన్ని తక్షణమే తొలగిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్.. వాణిజ్య నౌకల రాకపోకలకు జలసంధిని తిరిగి తెరుస్తున్నట్లు స్పష్టం చేశారు. "ప్రపంచ దేశాల నౌకలు.. మీ ఇంజన్లను స్టార్ట్ చేయండి. చమురును ప్రవహించనివ్వండి!" అంటూ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెం గరీబాబాది కూడా ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ద్వారా ఈ ఒప్పందాన్ని, జూన్ 19 స్విట్జర్లాండ్ షెడ్యూల్‌ను అధికారికంగా ధ్రువీకరించారు.

# కేరళలో నిపా వైరస్ కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

చర్యలను చేపట్టింది. ఇరు రాష్ట్రాల మధ్య నిరంతరాయంగా జరిగే రాకపోకల దృష్ట్యా ముందు జాగ్రత్తగా సరిహద్దులను అప్రమత్తం చేసినట్లు అధికారులు తెలిపారు. నీలగిరి జిల్లా కలెక్టర్ లక్ష్మి భవ్య తన్నీరు ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ సిబ్బంది రంగంలోకి దిగారు. తాళూర్, నాడుగని, నంబియార్‌కున్ను, సోలాడి, పట్టవాయల్ వంటి కీలక సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక వైద్య బృందాలను మోహరించారు. కేరళ నుంచి వచ్చే ప్రయాణికులు, పర్యాటకులలో నిపా వైరస్ లక్షణాలు ఉన్నాయా.. లేదా..? అని నిశితంగా స్క్రీనింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా వ్యాపార, ఉపాధి నిమిత్తం ప్రతిరోజూ కేరళకు వెళ్లి వచ్చే సరిహద్దు గ్రామాల ప్రజలు, వలస కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రైవేట్ ఆస్పత్రులను యంత్రాంగం అప్రమత్తం చేసింది. నిపా వైరస్ లక్షణాలతో కూడిన ఏ ఒక్క అనుమానిత కేసు వచ్చినా వెంటనే ఆరోగ్య శాఖకు సమాచారం అందించాలని వైద్య సంస్థలకు ఆదేశాలు జారీ అయ్యాయి. కేరళ నుంచి వచ్చే వారికి జ్వరం లేదా శ్వాసకోశ సమస్యలు ఉంటే స్వచ్ఛందంగా వైద్య సహాయం తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో ఇప్పటివరకు ఎలాంటి నిపా వైరస్ ముప్పు నిర్ధారణ కాలేదని, ఈ చర్యలన్నీ కేవలం ముందస్తు జాగ్రత్తలు మాత్రమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని ఆమె కోరారు. కేరళలో మారుతున్న పరిస్థితులను తాము నిరంతరం సమీక్షిస్తున్నామని, జిల్లా యంత్రాంగం ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధతతో ఉందని తెలిపారు.

# శ్రీశైలంలో కిషన్ రెడ్డి దంపతులు

**శ్రీశైలం,జూన్ 15 :**శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను సోమవారం ఉదయం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ మహాద్వారం వద్ద దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. కిషన్ రెడ్డి దంపతులు శ్రీ స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అర్చకులు వేద ఆశీర్వచనాలు పలుకగా, ఈవో స్వామి వార్ల శేష వస్త్రాలు, ప్రసాదాలను బహూకరించారు.

# తెలంగాణ ఉద్యమం నాలో స్ఫూర్తి నింపింది

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నిరాకరించిన విషయాన్ని మరోసారి ప్రస్తావించారు. అమరులకు నివాళులు అర్పించడానికి పర్మిషన్ కావాలా అంటూ కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అగౌరవపరుస్తుంది. ఇది నా నేల కాదా ? నా దేశం కాదా? అంటూ నిలదీశారు. క్రిమినల్ పార్టీలతో పోరాటామని స్పష్టం చేశారు. పార్టీ ప్రయోజనాల కంటే దేశ సమగ్రతకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు జనసేన ఏనాడు అడ్డు చెప్పలేదని, ఏపీని విభజించిన తీరును మాత్రం వ్యతిరేకించానని వెల్లడించారు.

లక్ష మంది సభ్యత్వంతో ప్రారంభమైన పార్టీ నేడు 20 లక్షల కు పైగా సభ్యత్వాలు వచ్చాయని వివరించారు. దేశ స్ఫూర్తిని ప్రతితరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జాతీయవాదాన్ని అర్థం చేసుకోవాలంటే ఢిల్లీ కేంద్రంగానే మాట్లాడాలని పేర్కొన్నారు.

# తెలంగాణలో 18 నుంచి భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వారికి మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలపై నిరంతర నిఘా అవసరమని వారికి స్పష్టం చేశారు. విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల తీవ్రత పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఉన్నతాధికారులకు తెలిపారు. ప్రజల ప్రాణాలతోపాటు వారి ఆస్తుల రక్షణెళి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో ప్రజలకు చేరువయ్యాం

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పటికప్పుడు ప్రజలకు తాము చేసిన మంచి పనులు చెప్పుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ స్థాయిల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ను నమోదు చేయాలని, గ్రామాల్లో వచ్చిన సమస్యలను కూడా ఆయా శాఖలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, చేసిన శంకుస్థాపనలు, ఆస్తుల వివరాలన్నీ నమోదు చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 16 నుంచి జూన్ 12 వరకు చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. 9 రోజుల పాటు రాష్ట్రమంతటా జరిగిన కార్యక్రమాలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా చేపట్టిన కార్యక్రమాలు, వాటి ద్వారా వచ్చిన ఫలితాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా అన్ని విభాగాలు తాము జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు చేపట్టిన కార్యక్రమాల వివరాల నివేదికలను సమర్పించాయి. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో చురుగ్గా పాల్గొన్న విభాగాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రధాన కార్యదర్శుల నుంచి జిల్లా కలెక్టర్ వరకు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతినెలా క్షేత్రస్థాయికి వెళ్లాలని గతంలోనే ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లని అధికారులు, జిల్లా కలెక్టర్లపై తనకు నివేదిక ఇవ్వాలని చీఫ్ సెక్రటరీని సీఎం ఆదేశించారు. వారిపై క్రమశిక్షణా ఉల్లంఘన చర్యలు ఎందుకు తీసుకోకూడదో.. వెంటనే వివరణ కోరాలని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించని అధికారులను ఉపేక్షించవద్దని హెచ్చరించారు.

ఇప్పటికీ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలుంటే.. వెంటనే ఆ జాబితాను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ అధికారులను సీఎం ఆదేశించారు. అక్కడ కొత్తగా గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలను కూడా చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యా, వైద్య విభాగాల్లో అన్ని స్థాయిల్లో ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలల నుంచి కాలేజీల వరకు, పీహెచ్ సీ నుంచి ఉస్మానియా, గాంధీ ఆసుపత్రి వరకు ఉద్యోగులందరికీ ఇదే అటెండన్స్ విధానం పాటించాలన్నారు. రాష్ట్రస్థాయిలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించినట్లే.. జిల్లాల వారీగా వెంటనే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై వెంటనే

# లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షురాలిగా డా.శరణ్య యాదవ్

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 15**లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ప్రస్తుత అధ్యక్షులు లయన్ మేకల మారుతి యాదవ్ పదవీకాలం జూన్ 30తో ముగియనుంది. 2025,2026 సంవత్సరంలో ఆయన నాయకత్వంలో క్లబ్ నిర్వహించిన విశిష్ట సేవా కార్యక్రమాలను గుర్తించి, లయన్స్ ఇంటర్నేషనల్ గ్లోబల్ కాజ్ అయిన హంగర్ రిలీఫ్ ఆకలి నివారణ కార్యక్రమాల విభాగానికి జిల్లా క్యాబినెట్ చైర్‌పర్సన్‌గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా 2026,2027 సంవత్సరానికి సంబంధించిన నూతన కార్యవర్గ ఎన్నికలు లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కావేటి రాజగోపాల్,జోన్ చైర్మన్ భాస్కర్ రావుల ఆధ్వర్యంలో నిర్వహించగా,క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా డా.శరణ్య యాదవ్‌ను నూతన అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా అబ్బు కేశవ రెడ్డి, కోశాధికారిగా టీవీ సురేష్ బాబు,వైస్ ప్రెసిడెంట్లుగా దుబ్బాక సత్యరెడ్డి,బుద్ధార్థి బుచ్చన్న పటేల్, గ్లోబల్ కాస్ కోఆర్డినేటర్‌గా మొల్మురి శ్రీనివాస్,ఐ విజన్, పర్మినెంట్ ప్రాజెక్ట్ సర్వీస్ చైర్‌పర్సన్‌గా గంట వెంకటరమణ రెడ్డి, ఫ్యామిలీ,ఉమెన్ కోఆర్డినేటర్‌గా మర్రి శరణ్య, క్లబ్ యాక్టివిటీస్ కోఆర్డినేటర్‌గా మాచర్ల లావణ్య,క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ కోఆర్డినేటర్‌గా పట్నం వసుంధ, అడ్మినిస్ట్రేటివ్ కోఆర్డినేటర్‌గా ప్రీతి,స్కూల్ యాక్టివిటీస్ కోఆర్డినేటర్‌గా జి. సత్యనారాయణ,



Dr. శరణ్య యాదవ్ అధ్యక్షులు | అబ్బు కేశవ రెడ్డి కార్యదర్శి | T.V. సురేష్ బాబు కోశాధికారి

ఫార్మర్ సపోర్ట్ యాక్టివిటీ కోఆర్డినేటర్‌గా గుండా శ్రీనివాస్,క్లబ్ సర్వీస్ కోఆర్డినేటర్ కొప్పుల శ్రీపాద రావు,క్లబ్ మార్కెటింగ్ చైర్ పర్సన్ మారుపాక సాగర్, పర్యావరణ యాక్టివిటీస్ చైర్ పర్సన్ చింతిరెడ్డి సదారెడ్డి,అవేర్నెస్ ప్రోగ్రామ్ ఇంచార్జికొట్టె రాజ్‌కుమార్ ,మెంబర్షిప్ కోఆర్డినేటర్‌గా దొడ్ల శ్రీనివాస్‌లను ఎన్నుకోవడం జరిగింది. బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా మిరియాల రాజిరెడ్డి,కేఎన్ చారి,వనం రామచందర్ రావు,దొంతుల సాయికృష్ణ,పుల్లెల సురేష్, చందుపట్ల ప్రతాప్ రెడ్డి, కాటం సత్యం,ఇ.సత్యనారాయణ, ఎల్లంకి రామారావు,బెల్లం శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ,



జూన్ 21న సెంటినరీకాలనీలోనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో సాయత్రం ఆరు గంటలకు జిల్లా మాజీ గవర్నర్ డా. విజయ రేకులపల్లి గారిచే ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించను న్నట్లు తెలిపారు. అనంతరం మాట్లాడిన నాయకులు, లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ సమాజ సేవలో ముందుంటుందని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు లయన్స్ క్లబ్‌లో చేరి సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు డా.శరణ్య యాదవ్ మాట్లాడుతూ.. తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు సభ్యుల సహకారంతో 2026,2027 సంవత్సరంలో క్లబ్‌ను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లి,సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# కేజీబీవీ కస్తూర్బా పాఠశాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్





**ప్రజావాణి శాయంపేట** మండలంలోని గోవిందాపూర్ గ్రామం శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) పాఠశాలలో అదనపు వసతుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థినిలకు నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ,కేజీబీవీ పాఠశాలలో అదనపు వసతుల కల్పన కోసం రూ.38 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు. పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు,అదనపు తరగతి గదులు,వసతి సౌకర్యాలు మరియు ఇతర అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు ఉండటం ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అవసరమైన ప్రతి సౌకర్యాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు,ఎమ్మార్వో ,ఎంపీడీవో మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ నిరోధక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు కు

- ముఖ్య అతిధిగా జిల్లా మేజిస్ట్రేట్ సునీత కంచాల

**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 15:** ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ నిరోధక దినోత్సవం సందర్భంగా పెద్దపల్లిలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి సునీత కుంచాల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, న్యాయవాదులు అశోక్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు రాజయ్య, పెద్దపల్లి తహసీల్దార్ శ్వేత, ఎస్సై చామంతి, రాఘవాపూర్ సర్పంచ్ ఎం. శ్రీనివాస్, చీఫ్ లీగల్ ఎయిడ్ న్యాయవాది తదితరులు పాల్గొన్నారు. అలాగే వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులు కూడా సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నివసిస్తున్న గొర్రె కొమరమ్మ అనే



మహిళ తన సమస్యలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. ఆమె వినతిపత్రాన్ని స్వీకరించిన న్యాయమూర్తి వెంటనే సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. న్యాయ సేవా అధికార సంస్థ తరఫున ఆమెకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులతో మమేకమైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు ఇతర అతిథులు వారికి పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం వృద్ధుల హక్కులు, సంక్షేమంపై అవగాహన పెంపొందించడంతో పాటు వారికి న్యాయ సహాయం అందించడంలో దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ వార్తకు శీర్షికగా "వృద్ధులకు న్యాయం అందించేందుకు కట్టుబడి ఉన్నాం: జిల్లా ప్రధాన న్యాయమూర్తి" లేదా "వృద్ధుల సమస్యలపై వెంటనే స్పందించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి" ఉపయోగించవచ్చు.

# పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన

- కొప్పుల వెంకట్ రెడ్డి
- రాజేంద్రనగర్ ఆర్డీఓగా పనిచేసిన అధికారికి పదోన్నతి





**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధిపెద్దపల్లి, జూన్ 15:**పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా కొప్పుల వెంకట్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)గా విధులు నిర్వహించిన కొప్పుల వెంకట్ రెడ్డికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) హోదాకు పదోన్నతి లభించింది. అనంతరం ఆయనను పెద్దపల్లి జిల్లాకు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్న కొప్పుల వెంకట్ రెడ్డి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను కలిసిన ఆయన, ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తానని పేర్కొన్నారు. జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

# సాదాబైనమా భూ సమస్యలు పరిష్కరించి,అర్హులైన వారికి పట్టదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి :

- సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజాదర్బార్ లో కలెక్టర్ కు వినతి :
- గిరిజన శక్తి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు
- భూక్యా.రాంబాబు నాయక్ డిమాండ్:

**బూర్గంపహాడ్‌మండలం/ప్రజావాణి/ప్రతినిధి సోమవారంజూన్15**గత 50 సంవత్సరాలుగా రైతులు సాగులో ఉన్న సాధా బైనామా భూములకు సర్వే నిర్వహించి అర్హులైన వారికి పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ గిరిజన శక్తి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅధ్యక్షుడు భూక్య రాంబాబు నాయక్ కలెక్టర్ అంకిత్ ను సోమవారం ప్రజా దర్బార్లో కలిసి వినతి పత్రం అందజేశారు. పూర్తిగా ఏజెన్సీ మండలం అయిన బూర్గంపాడు మండలంలోని ఉప్పుసాక గ్రామంలో సాదాబైనమా భూములకు దరఖాస్తులు స్వీకరించి సమస్యను పరిష్కరించకుండా వదిలేశారు. ప్రభుత్వ మరియు ప్రభుత్వ అధికారులు ప్రజల నుంచి సాదాబైనమా భూములకు సంబంధించి దరఖాస్తులు



స్వీకరించి దాదాపుగా రెండు సంవత్సరాలు కావస్తున్నా సమస్య మాత్రం పరిష్కరించలేదన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం లేకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అధికారులు ఆలస్యంచేయకుండా నిజమైన రైతులను గుర్తించి, భూములను సర్వే నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలన్నారు. భూమి ఉండి, దానికి సరైన పట్టాదారు పాస్ పుస్తకం లేకపోవడం వలన ప్రజలు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు అనర్హులవుతున్నారన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందించాలన్నారు. నిజమైన రైతులకు గుర్తించి న్యాయం చేయాలని, పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలన్నారు. ప్రధానంగా బూర్గంపాడు మండలం ఉప్పుసాక గ్రామంలోని సాధబైనమా భూములకు తక్షణమే పరిష్కార మార్గం చూపాలని అట్టి భూములకు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ వచ్చినా పరిస్థితిలో పట్టాదారు పాస్ పుస్తకం లేకపోవడం వల్ల రైతులకు యూరియా దొరకడం లేదన్నారు. ఒకవేళ దొరికినా కూడా పట్టాదారు పాస్ పుస్తకం కావాలని చెప్పి అధికారులు, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. స్పందించిన జిల్లా కలెక్టర్ త్వరలోనే సాదాబైనమా భూములకు పరిష్కారం చూపుతామని, ప్రభుత్వం నుండి గైడ్లైన్స్ రాగానే అర్హులైన అందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు

# మద్యపాన నిషేధం కోరుతూ గ్రామస్థుల రాస్తారోకో



**ప్రజావాణి, సిర్పూర్(టి), జూన్ 15:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని వేంపల్లి గ్రామంలో మద్యపాన నిషేధం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు సోమవారం రాస్తారోకో నిర్వహించారు. సిర్పూర్(టి)--కాగజ్‌నగర్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో జరుగుతున్న మద్యం విక్రయాలు, అధిక మద్యపానం కారణంగా కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం వల్ల కుటుంబ కలహాలు పెరిగి, మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. గ్రామస్థుల రాస్తారోకోతో ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇరువైపులా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్థులతో చర్చలు జరిపారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. గ్రామంలో మద్యం విక్రయాలు, మద్యపానాన్ని నియంత్రించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించినట్లు సమాచారం.

# ముందస్తు హరితహారంలో భాగంగా మొక్కలు నాటుతున్న కృష్ణమూర్తి

- చెట్లు అంటే ఇష్టం - మొక్కలు అంటే ప్రాణం

**మంథని నియోజకవర్గం, జూన్ 15, ప్రజావాణి:** మంథని పట్టణానికి చెందిన గట్టు కృష్ణమూర్తి మొక్కలతో మమేకమై మనుగడ సాగిస్తున్నారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి అయిన కృష్ణమూర్తి తన సమయాన్ని మొక్కల పెంపకానికి వినియోగిస్తున్నారు. మొక్కలు నాటి వాటిని ప్రాణప్రదంగా సంరక్షించి పచ్చదనాన్ని పెంచుతున్నారు. పచ్చదనం తరిగిపోతున్న తరుణంలో గత కొన్ని ఏళ్లుగా మంథని పట్టణంలోని బొక్కల వాగు బ్రిడ్జి, బస్టాండ్, రావుల చెరువు కట్ట వీధి, ఎంపీడీవో కార్యాలయం, ఎం ఆర్ ఓ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయం, పోస్ట్ ఆఫీస్ తదితర ప్రాంతాలలో మొక్కలు నాటి వాటిని ప్రాణప్రదంగా



పెంచుతున్నారు. అంబేద్కర్ సూక్తులు అన్న, అంబేద్కర్ అన్న కృష్ణమూర్తికి వల్లమాలిన అభిమానం. అందుకే అంబేద్కర్ విగ్రహం చుట్టూ రైలింగ్ వాల్ కు అంబేద్కర్ సూక్తులను రాయించి పెట్టారు. పొద్దున్నే అల్పాహారం ముగించుకుని స్కూటీపై తట్టా,పార, పలుగుతో బయలుదేరి ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ మొక్కలు నాటడం ఆయన అభిరుచి. దివంగత వనజీవి రామయ్య లాగా చెట్లు అంటే ఆయనకు ప్రాణం. మొక్కలు పెంచడం ఆయన హాబీ. ఆయన స్వచ్ఛంద సేవ నిరతిని గుర్తించిన స్వచ్ఛంద సేవా సంస్థలు, అధికారులు, అనధికారులు గుర్తించి ఎన్నో సన్మానాలు ప్రశంస పత్రాలు అందజేశారు. పచ్చదనాన్ని పెంపొందిస్తూ మొక్కల ఆవశ్యకత గురించి ప్రబోధిస్తూ యువతకు మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని తమ ఇళ్ల వద్ద వీధులలో మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించి పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నది.

# కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**ప్రజావాణి,కాగజ్‌నగర్, జూన్ 15:** కుమురం భీమ్ జిల్లా ఎస్పీ నితికా పంత్ సోమవారం కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, లాకప్ రూమ్, రిసెప్షన్, బెల్ ఆఫ్ ఆర్మ్స్ రూమ్, స్టోర్ రూమ్, నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, హాజరు రిజిస్టర్, స్టేషన్ శుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఎస్‌హెచ్‌ఓ సందీప్ కుమార్‌తో పాటు స్టేషన్ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలు, అసాంఘిక చర్యలు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, లా అండ్ ఆర్డర్ పరిరక్షణలో భాగంగా రాత్రిపూట ప్యాట్రోలింగ్, పికెటింగ్, పర్యవేక్షణను క్రమం తప్పకుండా నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రజాభద్రతకు విఘాతం కలిగించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్ పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వృద్ధురాలు మృతి

- అంత్యక్రియలకు హరీశ్ రావు ఆర్థిక సాయం
- గ్రామ సర్పంచి ద్వారా రూ.5వేల అందజేత

**ప్రజావాణి,నంగునూరు, జూన్ 15:**సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన రేకులపల్లి ఉత్తరమ్మ (80) అనారోగ్య సమస్యలతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అంత్య క్రియల నిమిత్తం రూ.అయిదు వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు సోమవారం గ్రామ సర్పంచి, సర్పంచుల ఫోరం మండల శాఖ అధ్యక్షుడు రేకులపల్లి సంతోష్ రెడ్డి ద్వారా ఈ డబ్బులను పంపించారు. హరీశ్ రావు ఆదేశాల మేరకు రేకులపల్లి సంతోష్ రెడ్డి సోమవారం రేకులపల్లి ఉత్తరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్య క్రియల నిమిత్తం రూ.అయిదు వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి గుండెల్లి కవిత, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, వార్డు సభ్యుడు రంగు రాజు గౌడ్, నాయకులు రేకులపల్లి కోటీశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, గుండెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన

● బెజ్జంకి మండల వ్యవసాయ అధికారి సంతోష్



**బెజ్జంకి,జూన్ 15(ప్రజావాణి )**సిద్ది పేట జిల్లా బెజ్జంకి మండలంలోని ఫర్టిలైజర్, విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణదారులకు పలు సూచనలు చేశారు.రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయించ రాదని, దుకాణాల్లో స్టాక్ బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ప్రతి కొనుగోలు చేసిన రైతుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని ఆదేశించారు.విత్తనాల నాణ్యతను నిర్ధారించేందుకు నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపినట్లు తెలిపారు. నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను మాత్రమే కొనుగోలు చేసి బిల్లులు భద్రపరుచుకోవాలని వ్యవసాయ అధికారి సంతోష్ సూచించారు.

# శ్రీధర్ బాబు ఆదేశాలతో ఫిషరీస్ భూమి సర్వే పూర్తి

● కబ్జాదారులకు హెచ్చరిక



**మంథని నియోజకవర్గం, జూన్ 15, ప్రజావాణి:**మంథని మున్సిపల్ పరిధిలోని అయ్యగారి చెరువు సమీపంలో సర్వే నంబర్ 20లో ఉన్న ఒక ఎకరం 38 గుంటల ఫిషరీస్ ఫండ్ భూమికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అధికారులు సర్వే నిర్వహించారు. కొందరు వ్యక్తులు ఈ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని మంథని మత్స్యశాఖ అధ్యక్షుడు పోతరవేని క్రాంతికుమార్ తెలిపారు. కబ్జాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూమి సర్వే నిర్వహణకు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, ఆర్డీవో, ఎంఆర్వో అధికారులకు మత్స్యశాఖ తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రీ ప్రైమరీ ప్రారంభోత్సవం



**నడికూడ,జూన్15(ప్రజా వాణి ):**మండలం చర్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ ప్రీ ప్రైమరీ తరగతి గదిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి కున్సోతు హనుమంతరావురాయపర్తి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతిని ప్రారంభించడం శుభపరిణామమని దీనిని తల్లిదండ్రులు ఉపయోగించుకొని ప్రైవేటు పాఠశాలకు పిల్లలను పంపకుండా ప్రభుత్వ బడులకు పిల్లలను పంపాలని కోరారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు గులాబీ పువ్వులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజ్ కుమార్, పుల్లూరి రామకృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ అంగన్వాడి టీచర్ నందిపాటి సంధ్య, సి ఆర్ పి రఘుపతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత యోగ శిక్షణా తరగతులు ప్రారంభం



**పరకాల, జూన్ 15(ప్రజా వాణి) :**దేశంలో పుట్టిన యోగా విశ్వ వ్యాప్తం కావడంతో భారతీయు లందరికీ గర్వకారణమని, యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని యోగా గురువు కొలుగూరి రాజేశ్వర్ రావు తెలిపారు యోగా మన ప్రాచీన సంప్రదాయం నుండి వచ్చిన ఒక అమూల్యమైన బహుమతి అన్నారు. యోగా మనసు, శరీరం, ఆలోచన, క్రియల ఐక్యతను సూచిస్తుందని తెలిపారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని ఇది మీతో, ప్రపంచంతో, ప్రకృతితో ఏకత్వం అనే భావనను కనుగొనే మార్గం అని అన్నారు. ప్రతీ వ్యక్తిత్వాన్ని, వికాసానికి యోగా ఎంతో గొప్పగా సహాయపడుతుందని, ఏకాగ్రతను, జ్ఞాపకశక్తిని పెంచుతుందని అన్నారు. ప్రతీ మనిషి తన దైనందిన జీవితంలో యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక రోగాలైనా బిపి, షుగర్, అల్సర్, అస్తమా వివిధ రకాల నొప్పుల నుండి విముక్తి కలుగుతుందని వారు. ప్రతీ వ్యక్తి యోగా పట్ల అవగాహనను పెంపొందించుకొని మానసికంగా, శారీరకంగా ఉన్నతగా ఎదగాలని కోరారు. ఈ ఉచిత యోగా శిక్షణ తరగతులు స్థానిక గణపతి డిగ్రీ కాలేజీ ఆవరణలో ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 7:30 గం.వరకు నిర్వర్తిస్తామని తెలిపారు.పరకాల పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవలని అన్నారు.

# ఈనెల 18 నుండి తెలంగాణ రాష్ట్రంలో భారీ నుండి అతి భారీ వర్షాలు

● ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,.

● వాతావరణ శాఖ



**బూర్గంపాడు మండలం/ ప్రజావాణి/ప్రతినిధి జూన్15,.** నైరుతి రుతుపవనాలు ఈనెల 8న రాష్ట్రం లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. ఈనెల 18 నుండి రాష్ట్రంలో మూడు రోజులపాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రధానంగా హైదరాబాద్ మేడ్చల్, నారాయణపేట్, నాగర్ కర్నూలు,వనపర్తి ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు వర్ష సూచన ఉంటుందని తెలిపింది. ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తెలియజేసింది. కరెంటు స్తంభాల దగ్గర, విద్యుత్ వైర్ల దగ్గర చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియచేసింది.

# ఎంపీయూపీఎస్ పులిగిల్లలో వెల్కమ్ డే

● స్కూల్ రెడీనెస్ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**నడికూడ జూన్ 15(ప్రజా వాణి ) :**మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల (ఎంపీయూపీఎస్) పులిగిల్లలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని వెల్కమ్ డే స్కూల్ రెడీనెస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కున్సోతు హనుమంతరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. స్కూల్ రెడీనెస్ కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో పాఠశాల పట్ల ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని తెలిపారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల స్వామి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలను కూడా అలవర్చుకోవాలని, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు



సమన్వయంతో పనిచేసినప్పుడే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ ఇనుగాల పద్మ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, గ్రామ ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, క్రీడలు మరియు సహపాఠ్య కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం నేర్చుకునేలా ఉపాధ్యాయ బృందం కృషి చేస్తోందన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు కట్టుకోజ్వల సతీష్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై తమ ప్రతిభను వెలికితీయాలని, తల్లిదండ్రులు పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమా, పద్మ, కవిత, ప్రదీప్, రాజేష్, రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, అటెండర్ సూరమ్మ, వంటవారు సారమ్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు. నోట్ బుక్స్ టెక్ట్స్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడగా, విద్యార్థులకు స్వాగతం పలికి నూతన విద్యా సంవత్సరానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలపై ఉక్కుపాదం

● పరకాలలో ఎరువులు, విత్తనాల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

● నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద చర్యలు తప్పవు : అధికారులు

**పరకాల, జూన్ 15(ప్రజావాణి ):**రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చూడడంతో పాటు నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలను అరికట్టేందుకు పరకాల పట్టణంలో సోమవారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరకాల సీఐ క్రాంతి కుమార్, వ్యవసాయ శాఖ ఏడీఏ ఆదిరెడ్డి, ఏవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎరువులు, పురుగుమందులు, విత్తనాల విక్రయ కేంద్రాలను పరిశీలించారు. పట్టణంలో ఉన్న దాదాపు 15 ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను అధికారులు సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు,



తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులను మోసం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు లేదా నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు చేపట్టేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు.రైతులు వ్యవసాయ సీజన్ ప్రారంభంలో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లు లేకుండా కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. అలాగే అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు లేదా ఎరువుల గురించి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. వ్యవసాయ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని, రైతుల కష్టార్జిత సంపాదనను దోచుకునే నకిలీ వ్యాపారులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు. పరకాల పరిసర ప్రాంతాల రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు ఆకాంక్షించారు. రైతుల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుని వ్యవసాయ రంగంలో పారదర్శకతను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది, పోలీసు అధికారులు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు మినహాయింపు కల్పించాలి జిల్లా కలెక్టర్ కు టిడబ్ల్యూజేఎఫ్ వినతి పత్రం

**జమ్మికుంటజాన్ 15 (ప్రజావాణి):**కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 100 శాతం ఫీజు మినహాయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. సోమవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో జర్నలిస్టు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆర్థిక స్థితిగతులపై జిల్లా కలెక్టర్ కు వివరించి పాఠశాల ఫీజుల్లో రాయితీ కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం బాపురావు మాట్లాడుతూ.. ప్రస్తుతం మన జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దాదాపు 80 శాతం జర్నలిస్టులు వేతనాలు లేక నెలవారీ ఆదాయం లేక తమ పిల్లలను చదివించుకోలేక, కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు ఫీజులు కట్టలేకపోతున్నారన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక





రాయితీ అమలు చేయాలని కోరారు. రాబోయే 2026-27 విద్యా సంవత్సరంలో జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ అమలయ్యే విధంగా జీవో/సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పిఎస్ రవీంద్ర, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతాటి రవీందర్, భూపతి సంతోష్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము గణేష్ లక్కం సురేష్, కార్యదర్శులు కిరణ్ ఎండి ఖాజా నాయకులు సుదర్శన్ రెడ్డి అనిల్ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు యోహాన్ దీక్షిత్ గౌతమ్ రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# టెలికాం నెట్‌వర్క్ సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే సెల్ టవర్ల ముందు మహా ధర్నా: ఏఐటీయూసీ (AITUC) తీవ్ర హెచ్చరిక

**నంద్యాల జిల్లాశ్రీశైలం ప్రాజెక్టు: జూన్ 15( ప్రజావాణి)**శ్రీశైలం, సున్నిపెంట, లింగాలగట్టు పరిసర ప్రాంతాల్లో దారుణంగా తయారైన టెలికాం మరియు ఇంటర్నెట్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ (AITUC) ఆధ్వర్యంలో ఈరోజు 'స్పందన' కార్యక్రమంలో శ్రీశైలం మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది సంబంధిత టెలికాం అధికారులు వెనువెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఏఐటీయూసీ నాయకులు ఈ సందర్భంగా గట్టిగా హెచ్చరించారు.మొబైల్ సిగ్నల్ సమస్యపై ఏఐటీయూసీ ఆగ్రహం:ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో టెలికాం (జియో, ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్, వొడాఫోన్) మరియు బ్రాడ్‌బ్యాండ్ (ఏపీ ఫైబర్) సేవలు పూర్తిగా అస్తవ్యస్తంగా మారాయని నాయకులు మండిపడ్డారు. వారంలో 3 నుంచి 5 రోజుల పాటు సిగ్నల్స్ పూర్తిగా పోతుండటంతో స్థానికులు, భక్తులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారని ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లారు. నెట్‌వర్క్ వైఫల్యానికి పాతకాలపు పవర్ బ్యాకప్ వ్యవస్థలు, నిర్వహణ లోపం, మరియు పండుగ సమయాల్లో పెరిగే ట్రాఫిక్



ఓవర్‌లోడ్ ప్రధాన కారణాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. భక్తులు, స్థానికుల అవస్థలు:స్తంభించిన డిజిటల్ లావాదేవీలు: సిగ్నల్ లేకపోవడం వల్ల ఫోన్‌పే, గూగుల్ పే లాంటివి పనిచేయక భక్తులు కనీసం మంచినీళ్లు, పిల్లల పాలు కూడా కొనుక్కోలేని దీనస్థితి నెలకొంది.కమ్యూనికేషన్ బంద్: గుంపులో ఎవరైనా తప్పిపోతే అత్యవసరంగా ఫోన్ చేద్దామన్నా సిగ్నల్ ఉండట్లేదు.నిరుపయోగంగా ఏపీ ఫైబర్ ఒ రీఛార్జ్‌లు: 28 రోజుల ప్యాక్ వేసుకుంటే 10 రోజులు కూడా నెట్ సరిగ్గా రావడం లేదని, ఏపీ ఫైబర్ కనెక్షన్లు పాత 3+ కంటే దారుణంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.టెలికాం కంపెనీలకు ఏఐటీయూసీ తీవ్ర హెచ్చరిక:"లక్షలాది రూపాయలు లాభాలు గడిస్తున్న టెలికాం కంపెనీలు, కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో దారుణంగా విఫలమయ్యాయి. వెంటనే అధికారులు స్పందించి అదనపు సెల్ టవర్లు నిర్మించడం, సరైన పవర్ బ్యాకప్ ఏర్పాటు చేయడం లాంటి చర్యలు చేపట్టాలి. లేనిపక్షంలో జియో, బీఎస్ఎన్ఎల్, ఎయిర్టెల్, వొడాఫోన్ సెల్ టవర్ల ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రజలను, భక్తులను కలుపుకుని పెద్ద ఎత్తున మహా ధర్నాకు దిగుతాం" అని ఏఐటీయూసీ నాయకులు తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.రాబోయే పండుగలు, ఉత్సవాల సమయంలో లక్షలాదిగా వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని.. తక్షణమే ఎమ్మార్వో గారు టెలికాం మరియు ఏపీ ఫైబర్ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.పాల్గొన్న నాయకులు:ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ (AITUC) ప్రధాన కార్యదర్శి కే. నాగిరెడ్డి గారితో పాటు, సీనియర్ నాయకులు డి. ఓబులయ్య గారు, ఏఐటీయూసీ నాయకులు మల్లికార్జున గారు మరియు తదితర కార్మిక నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఫిషరీష్ ఫాండ్ ల్యాండ్ సర్వే పూర్తి.

● పోతర వేన క్రాంతి. అధ్యక్షులు మత్స్యశాఖ మంతని.

**మన ప్రజావాణి. మంతని ప్రతినిధి.** మంథని మున్సిపల్ పరిధిలోని అయ్యగారి చెరువు పక్కన సర్వేనెంబర్ 20 లో గల ఒక ఎకరం 38 గుంటలు ఫిషరీష్ పాండు కు సంబంధించిన ల్యాండ్ ను ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సర్వే చేయటం జరిగింది కొంతమంది కబ్జా చేయడం జరుగుతుంది కబ్జాకోరులపై తగు చర్యలు తీసుకోబడును అని మంతని మత్స్యశాఖ తరఫున హెచ్చరించడం జరుగుతుంది . ఈ ఫిషరీస్ ల్యాండ్ ను సర్వే చేయించడానికి సహకరించిన మంత్రివర్యులు శ్రీధర్ బాబు మంథని ఆర్డిఓ ఎమ్మార్వోలకు మత్స్యశాఖ అధ్యక్షుడు జిల్లా డైరెక్టర్ పోతర వేన క్రాంతి కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు



# వెంకట్రాంపురం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా బండ్ల నరేష్ మాదగ

- **ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు**



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 15** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని వెంకట్రాంపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ నిర్మాణం జరిగింది. 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణ సాధించడం జాతిని అన్ని విధాలుగా ముందు నడిపించాలని దృఢ సంకల్పంతో గో టు విలేజ్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి, గరిడేపల్లి మండల ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ సూచనల మేరకు మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో కో-ఇన్చార్జి, మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగ, మండల ఉపాధ్యక్షులు దూరే వినోద్ మాదిగ,ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి మాదిగ, సహాయ కార్యదర్శి ఆలంపల్లి శేఖర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి పవన్ మాదిగ, గరిడేపల్లి గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్ మాదిగ, మచ్చ వేణుమాదిగ, పిట్ట నాగరాజు మాదిగ వారి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ వేయడం జరిగింది. వెంకట్రఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండ్ల నరేష్ మాదిగ ను ఎన్నుకోగా ఉపాధ్యక్షుడిగా రాయబారపు వీరయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శిగా బండ్ల వేణుమాదిగ, కోశాధికారిగా బండ్ల యోగానందశీ మాదిగ, ప్రచార కార్యదర్శిగా బొజ్జ వెంకటేష్ మాదిగ లను నియమించడం, సోషల్ మీడియా రాయబారపు సుకుమార్ మాదిగ,గౌరవ అధ్యక్షులుగా రాయబారపు శ్రీరాములు మాదిగ, బండ్ల ఆనందరావు మాదిగ, రాయబారపు శ్రీను మాదిగ, సలహాదారులుగా రాయబారపు సురేష్ మాదిగ, బండ్ల ప్రభాకర్ మాదిగ, రాయబారపు రామకృష్ణ మాదిగ లను నియమించడం జరిగింది. 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణ సాధించడం జాతిని అన్ని విధాలుగా ముందు నడిపించాలని దృఢ సంకల్పంతో గో టు విలేజ్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కమిటీలో కార్యవర్గ సభ్యులుగా రాయబారపు శ్యామ్ మాదిగ, బొజ్జ అశోక్ మాదిగ, బండ్ల ప్రవీణ్ మాదిగ,రాయబారపు దావీదు మాదిగ నియమించడం జరిగింది.

# ముగిసిన అఖండ అధికమాస హరినామ సప్తహ





**ప్రజావాణి ప్రతినిధి బీర్కూర్:** బీర్కూరు మండల కేంద్రంలోని విట్ఠలేశ్వర ఆలయంలో సోమవారం పురుషోత్తమ మాస అమావాస్య సందర్భంగా పురస్కరించుకొని అఖండ హరినామ సప్తహ నిర్వహకులు ముగింపు నిర్వహించారు. విఠలేశ్వర ఆలయంలో నెల రోజులపాటు మహారాష్ట్ర, బాన్సువాడ నియోజకవర్గ, తదితర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తవార్కారులు విచ్చేసి భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిరోజు కాకడ హారతి, హరి పాట్ హరి జాగరణ, కాల కీర్తన తదితర కార్యక్రమాలు నిర్వహించేవారు. సోమవారం సోమవతి అమావాస్య సందర్భంగా అఖండ హరినామ సప్తహ ముగింపు కార్యక్రమంలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాల కీర్తన హ,భ,ప పిరాజీ మహారాజ్ ఆధ్వర్యంలో కాల కీర్తన నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. బీర్కూర్ పరిసరాల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికమాస సప్తహ కార్యక్రమం ముగింపు నిర్వహించారు.

# గిడ్డంగులలో ధాన్యాన్ని నిల్వ చేసుకున్నట్లయితే రైతులు అధిక లాభాలను పొందవచ్చు

- **జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఏ మరియాదాస్**



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 15**కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి లో సోమవారం నాడు WDRA (వేర్ హౌజ్ డెవలప్మెంట్ రెగ్యులేటరీ యాక్ట్) & NWR (నెగోషియబుల్ వేర్ హౌస్) పై రైతులు, వ్యాపారులు మరియు పప్పు మిల్ యజమానులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారని కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ (NIPHM) నుండి జాయింట్ డైరెక్టర్ డా ॥ ఏ మరియాదాస్ ముఖ్య అతిథిగా పాల్గొని నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ అంటే ఏమిటి, దాని ద్వారా రైతులు ఎలా లబ్ది పొందొచ్చు అనే విషయాలను తెలియచేశారు మరియు పొలంలో ఎలుకల యాజమాన్యం గురించి క్లుప్తంగా తెలియచేశారు. రైతులు ధాన్యం నిల్వలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఆహార ధాన్యాలను కాపాడుకోవచ్చునని లేకుంటే 10 నుండి 30 శాతం దాన్యం చీడ పురుగులు, ఎలుకల వల్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. ధాన్యం నిల్వ పై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి వుండాలి అని, నిల్వ సమయంలో ఉపయోగించే హెర్మటిక్ బ్యాగ్ ల ఉపయోగాల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డి ఆదర్శ్, కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ నేగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ తీసుకునే విధానాన్ని మరియు ఆ రిసిప్ట్ ద్వారా గోదాములో నిలువ చేసుకోవడమే కాకుండా నిలువచేసిన ధాన్యానికి లోన్ తీసుకునే అవకాశం రైతులకు ఉంటుందని తెలియజేశారు. ఈ రిసిప్ట్ ద్వారా ఆన్లైన్ (E-NAM) లో కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్మకం చేసుకోవచ్చు అనే విషయాలను రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి నరేష్, డి ఆదర్శ్, ch నరేష్, పి అక్షిత్ సాయి, ఎన్ సుగంధి మరియు వివిధ గ్రామాలకు చెందిన 50 మంది రైతులు పాల్గొన్నారు. తదుపరి నేరేడుచర్ల లో ఉన్న తెలంగాణ గవర్నమెంట్ గిడ్డంగులకు తీసుకొని వెళ్లి చూపించడం జరిగింది.

# నేషనల్ టాలెంట్ హంట్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 15:** ఏఐసీసీ, టీపీసీ మీడియా కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ టాలెంట్ హంట్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత కలిగిన ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. సమాజానికి సేవ చేయాలనే తపన కలిగిన యువతకు ఈ వేదిక మంచి అవకాశంగా నిలుస్తుందన్నారు. నేషనల్ టాలెంట్ హంట్ ద్వారా స్పోక్స్‌పర్సన్, రీసెర్చ్ కోఆర్డినేటర్, పబ్లిసిటీ కోఆర్డినేటర్ తదితర విభాగాలకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ నేషనల్ టాలెంట్ హంట్ కోఆర్డినేటర్ కమ్మగోని చౌదరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పెద్దపల్లి డీసీపీ







**గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి జూన్ 15** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ డీసీపీ బి.రామ్ రెడ్డి సోమవారం గోదావరిఖని డివిజన్ పరిధిలోని గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న డీసీపీకి గోదావరిఖని టూ టౌన్ సీఐలు ప్రసాద్‌రావు, లింగమూర్తి లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. డీసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు,సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం రిసెప్షన్,స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది సమస్యలను తెలుసుకున్నారు. తదుపరి స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బంది వివరాలను ఇన్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ పరిధిలో అధికంగా నమోదవుతున్న నేరాల స్వరూపం,రౌడీ షీటర్ల వివరాలు,అనుమానితుల ప్రస్తుత పరిస్థితులు గురించి ఆరా తీశారు. స్టేషన్ వారీగా బ్లూ కోల్ట్స్ సిబ్బంది పనితీరు,వారి విధుల నిర్వహణ సమయాలను కూడా తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ అధికారులకు పలు సూచనలు చేస్తూ,ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ షీటర్ల నివాసాలను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలు,సీసీ కెమెరాల ప్రాముఖ్యత,రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులను చేయాలని పేర్కొన్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి,మత్తు పదార్థాల నియంత్రణకు నిరంతరం కృషి చేయాలని స్టేషన్ అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్ అత్యంత అవసరమని, పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టాలని సూచించారు.

# అధిక జ్యేష్ఠ మాసం గుమ్మలగుడి శివాలయంలో లక్ష్య కనకాంబర పుష్పార్చనతో ప్రత్యేక పూజలు

- **అన్నపూర్ణ సేవాసమితి మహిళలు భవాని భజన మండలి మహిళా బృందం**
- **ప్రత్యేక పూజలు పాల్గొన్నమున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్**
- **వార్డ్ కౌన్సిలర్లు చందారాజు దిద్ది రాము శ్రీపతి నరేష్**



**జమ్మికుంట జూన్ 15 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలోనిఅధిక జ్యేష్ఠ మాసం చివరి రోజు శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంటలో సోమావతి అమావాస్య సందర్భంగా అన్నపూర్ణాదేవికి అన్నపూర్ణ సేవాసమితి మహిళలు భవాని భజన మండలి మహిళా బృందం లక్ష్య కనకాంబర పుష్పార్చన మహిళలచే లలితా సహస్ర పారాయణము విష్ణు సహస్ర పారాయణము లలిత సంపుటి పారాయణము నిర్వహించబడినది ఈ కార్యక్రమము మందలేముల వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో జరిగినది తగనంతరము భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమమునకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ ( దిలీప్) వార్డ్ కౌన్సిలర్లు చందారాజు దిద్ది రాము శ్రీపతి నరేష్ పాల్గొన్నారు పై కార్యక్రమాలు దాతల సహాయ సహకారాలతో వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమము అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం...

- **ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ తీరుపై ఆరా.**
- **డబుల్ బెడ్ రూం ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి.**
- **హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్.**





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 15** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్ అన్నారు. సోమవారం రోజు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో సింగన్న గూడెం గల డబుల్ బెడ్ రూమ్ లు , తుర్కపల్లి మండలం వాసాలమర్రి , కొండా పురం, భువనగిరి మండలం అనంతారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు లతో కలసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను , ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల అమలు పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సింగన్న గూడెం లోని డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి లబ్ది దారులకు త్వరితగతిన అందజేయాలన్నారు. అనంతరం తుర్కపల్లి మండలం వాసాలమర్రి , కొండాపురం , భువనగిరి మండలం అనంతారం గ్రామంలో మొత్తం ఎన్ని ఇళ్లు మంజూరీ చేయడం జరిగిందని , వాటిలో ఎన్ని పూర్తయ్యాయని , ప్రస్తుతం ఎన్ని ఇళు ,, నిర్మాణ దశలో ఉన్నాయని , ఇంకా ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదో వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వం అందించిన సహాయంతో సొంత ఇంటి కల నేర వేరిందా అని హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్ లబ్ధిదారులతో ముచ్చ టించారు. గ్రామాలలో పూరిగుడిసే , దేరా , మట్టి గోడల , రేకుల షెడ్ లలో నివసించే వారిని గుర్తించాలన్నారు. అట్టి వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరీ చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆగమ్మ ఇంటిని సందర్శించిన అధికారులు ఆమెతో మాట్లాడారు. "ఇప్పుడు మీ సొంత ఇల్లు నిర్మించు కున్నారు కదా, ఎలా అనిపిస్తోంది.?" అని అడగగా , ఆగమ్మ ఆనందం వ్యక్తం చేశారు. "చాలా సంతోషంగా ఉందని . ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇల్లు ఉండాలనే కల ఉండేదని , ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ కల నెరవేరింది. ఇప్పుడు భద్రంగా , గౌరవంగా మా సొంత ఇంట్లో నివసిస్తున్నాం. ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని ఆమె తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి అర్హులందరికీ గృహ సౌకర్యం కల్పించ డమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్య క్రమంలో హౌసింగ్ పీడీ అలివేలు , ఎంపీడీవోలు , ఏఈలు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు తొలిమెట్టు అంగన్వాడీ కేంద్రాలు

- **పోకల వెంకమ్మ అంగన్వాడీ టీచర్**
- **ఉత్సాహపూరిత వాతావరణంలో మామిడి తోరణాల మధ్య పండుగ లా ఘనంగా ప్రారంభమైన అంగన్వాడీ కేంద్రాలు**



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 15** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు తొలిమెట్టు అంగన్వాడీ కేంద్రాలు అని,మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరిని, తల్లి -తండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ పాఠశాల కు పంపించాలని అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. వేసవి సెలవుల అనంతరం అంగన్వాడీ కేంద్రాలను ఉత్సాహ పూరితంగా,పిల్లల, తల్లి తండ్రులు మధ్య పండగ వాతావరణం లో ఘనంగా ఈ రోజు గరిడేపల్లి మండలం లోని గానుగబండ, అంగన్వాడీ పాఠశాలలను ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పిల్లల ఎదుగుదలకు తొలి మెట్టని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు చదువుతో పాటు, ఆట పాటలు, మరియు వారి ఆరోగ్యానికి కావలసిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ, మంచి పౌష్టికాహారాన్ని అందిస్తూ, పిల్లలలో పౌష్టికాహార లోపం లేకుండా చూస్తున్నామని, దీనిని అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పోకల వెంకమ్మ, అమరవరపు సత్యవతి, జంగం అనిత, ఆయాలు గోవిందమ్మ, నాగమణి, తో పాటు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రేగొండ మండలంలో తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి





**రేగొండ మండల రిపోర్టర్ మే 15 (:-ప్రజావాణి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ గ్రామానికి చెందిన గండి సదయ్య s/o సన్నాఫ్ ఐలయ్య 58 సంవత్సరాలు కులం గౌడ అతనికి ఇద్దరు కుమారులు వాళ్లు మరియు అతని భార్య ముగ్గురు హైదరాబాదులోనే ఉంటారు మృతుడు ఒక్కడే రేగొండలో ఉంటాడు రోజులోనే భాగంగా ఈరోజు ఉదయం అందాల 8:00 సమయంలో తాటి చెట్టు ఎక్కడానికి వెళ్లినాడు అందాల మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో తాటి చెట్టుకు కొద్ది దూరంలో ఉన్న ఇల్లు ఆమె సమ్మక్క అను ఆమె తాటి చెట్టుకు మధ్యలో మోకు కనబడగా మల్లెబోయిన శివ కు చెప్పగా శివ వెళ్లి చూసేసరికి మృతుడు తాటి చెట్టు కింద పడి చనిపోయి నల్లగా మారి ఉన్నాడు, మృతుని పరకాల ఆసుపత్రికి తరలించనైనది మృతుని బంధువులు హైదరాబాదులో ఉన్నందున దరఖాస్తు ఇవ్వలేదు దరఖాస్తు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తాము అని ఈ హేమలత ఎస్ఐ రేగొండ తెలిపినారు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలుగా సువర్ణ మల్లన్న పాటిల్



**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి ప్రతినిధి జూన్ :15** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) అధ్యక్షురాలు నిర్మాల జగ్గారెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుల పేర్లను విడుదల చేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా సువర్ణ మల్లన్న పాటిల్ ను నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జహీరాబాద్ ఎంపి. సురేష్ కుమార్ షేట్కార్, డిసిసి అధ్యక్షురాలు నిర్మాల జగ్గారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ చంద్రశేఖర్, సెట్విన్ చైర్మన్ గిరిదర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, మాజి జడ్పీటీసీ రాందాస్, నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలను మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, మండల ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని సువర్ణ మల్లన్న పాటిల్ తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సువర్ణ మల్లన్న పాటిల్ ను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారి సంఖ్యలో పాల్గొని శాలువ, పూల దండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారి సంఖ్యలో పాల్గొన్నారు

## చర్మ వ్యాధులకు అవసరమైన పరికరాలు సద్వినియోగం చేసుకోవాలి

- సూపర్ డెంట్ డా శ్రీధర్



**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 15** ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఐఏఎస్ ప్రత్యేక చొరవతో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చర్మవ్యాధుల చికిత్సకు అవసరమైన నూతన వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ పరికరాల సహాయంతో చర్మంపై ఏర్పడే పులిపిరులు (వర్ట్స్ ), స్కిన్ ట్యాగ్‌లు (స్కిన్ టాగ్స్ ) తొలగించడంతో పాటు ఇతర చిన్నపాటి చర్మ సంబంధిత సమస్యలకు సమర్థవంతమైన చికిత్స అందించవచ్చు. ఈ ప్రత్యేక వైద్య సేవలు ప్రస్తుతం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, పెద్దపల్లి పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇందిరమ్మ గృహాలను పరిశీలించిన హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 15** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహాలను పరిశీలించిన హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ చైతన్యకుమార్ ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ సిద్దార్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హౌసింగ్ జంగయ్య హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ యోగి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురశీ అంజన్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్య నాయకులు మేకపోతుల అఖిల్ పంచాయతీ కార్యదర్శి గుగులోతు నాగేశ్వరావు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులకు తగినంత ప్రేమ అభిమానము అందించాలి ..

- వయోవృద్ధుల పరిరక్షణ కార్యక్రమంలో పలాస సివిల్ జడ్జి యు.మాదిరి



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పెంచిన తల్లీ తండ్రులకు తగినంత ప్రేమ అభిమానము అందించాలనీ, అలాగే వారికి అన్నీ విధాలగా పిల్లలు ఆ దిశగా ప్రయత్నాలు చేయడము మంచిదని పలాస సివిల్ జడ్జి యు మాదిరి అన్నారు వయోవృద్ధుల హక్కులు పరిరక్షణ దినోత్సవ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారాల సంస్థల ఆదేశాలపై సోమవారము పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదులు మరియు కక్షిదారులతో కలిసి మండల న్యాయ సేవ సంస్థ అధికారి సంస్థ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ అయిన జడ్జ్ యు మాధురి ఆధ్వర్యంలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ జీవితంలో తల్లిదండ్రులకు తగినంత ప్రేమ అభిమానం అందించి వారి శేష జీవితం సంతోషంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉందని ఆమె తెలిపారు మనము ఈరోజు స్థితిలో ఉన్నామంటే తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మనల్ని జీవితంలో ఉన్న త స్థానంలో ఉంచడానికి తమ జీవితాలు త్యాగం చేశారని ఆమె తెలిపారు వయోవృద్ధులకు వాళ్ళ పిల్లలు లేదా వారసులు సరిగా చూడనప్పుడు ఆర్డీవో ముందు దరఖాస్తు చేసుకోవచ్చని లేదా న్యాయ సహాయం కొరకు 15100 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించాలని న్యాయమూర్తి ఈ మాదిరి తెలియజేశారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మరియు పెద్ద ఎత్తున కక్షిధాలు పాల్గొన్నారు.

## పుట్టినరోజు కార్యక్రమానికి హాజరైన బి ఆర్ ఎస్ నాయకులు



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 15:** రాచకొండ ఫంక్షన్ హాల్ లో పుట్టినరోజు జరుపుకుంటున్న గుగులోతు నాగమణి బిక్షం నాయక్ ఏకైక కుమారుడు హర్షవర్ధన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించిన హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ ఈ కార్యక్రమంలో సామాజికవేత్త నరేందర్ నాయక్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ బచ్చలకూరి కోటయ్య టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్ సింగర్ నరసింహ గ్రామ పెద్దలు పులియ నాయక్ నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి...

- వివిధ ప్రాంతాల ప్రజల నుండి 75 అర్జీల స్వీకరణ.
- సంబంధిత అధికారులకు సూచించిన అదనపు కలెక్టర్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 15** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్య క్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 75 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 49 ,



ఉపాధి కల్పన 4 , సర్వే ల్యాండ్ 4 , హౌసింగ్ 4 , జిల్లా పరిషత్ 4 , విద్య శాఖ 2 , గ్రామీణ అభివృద్ధి 2 , పంచాయతీ 2 , సంక్షేమ శాఖ , సివిల్ సప్లై , అటవీ , ఎస్సీ వెల్ఫేర్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జడ్పీ సీఈవో శోభారాణి , జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి , ఆర్డీవో కృష్ణారెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేటు భూములకు.. 22-ఏ నుంచి మోక్షం కల్పించండి...

- నిషేధిత జాబితాలో పెట్టడం అభ్యంతరం
- రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాను సవరించాలని
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు విన్నవించిన బిల్డర్లు
- సానుకూలంగా స్పందించిన కలెక్టర్ మను చౌదరి
- త్వరలోనే సబ్ రిజిస్ట్రార్లతో సమావేశం నిర్వహి ంచి సమస్య పరిష్కరిస్తామని హామీ

**మేడిపల్లి జూన్ 15( మన ప్రజావాణి)**ప్రైవేటు భూములను రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా నుంచి విముక్తి కల్పించాలని బిల్డర్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌ను అభ్యర్థించారు. గత రెండు వారాల కిందట నుంచి ఉప్పల్,నారపల్లి,ఘట్‌కేసర్ సబ్ రిజిస్ట్రార్ల పరిధిలో ప్రైవేటు భూములు,ప్లాట్లు రిజిస్ట్రేషన్ కావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఏవీ కన్ స్ట్రక్షన్స్ ఎండీ, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల సత్యనారయణ ఆధ్వర్యంలో సోమవారం బోడుప్పల్,ఘట్కేసర్ మున్సిపల్ సర్కిల్స్ పరిధిలోని రియాల్టర్లు, బిల్డర్లు,బయ్యర్లు,వివిధ కాలనీల ప్రతినిధులు అంతాయిపల్లిలోని కలెక్టర్ కార్యాయలంలో మేడ్చల్ కలెక్టర్‌ను ప్రత్యేకంగా కలిసి రిజిస్ట్రేషన్ల సమస్యలపై మొరపెట్టుకున్నారు. ఒక సర్వే నెంబర్‌లోని కొంత విస్తీర్ణం మాత్రమే ప్రభుత్వ భూమిగా నమోదై ఉన్నప్పటికీ ఆ సర్వే నెంబర్‌లోని మొత్తం భూ విస్తీర్ణంను 22-ఏ లో చేర్చడం వలన పట్టాదారులు,రియాల్టర్లు, బిల్డర్లు,బయ్యర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను,ఆస్తులను కాపాడుతూనే తమకు చెందిన ప్రైవేటు భూములను రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా నుంచి విముక్తి కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. 22-ఏ ను సవరించాలి...ఇటీవల రూపొందించిన 22-ఏ జాబితాను పుఃన పరిశీలించి ,క్షేత్రస్థాయి విచారణ అనంతరం ఆ జాబితాను సవరించాలని కోరారు. ముఖ్యంగా మేడిపల్లి,ఘట్కేసర్ మరియు చుట్టుపక్కల రెవెన్యూ గ్రామాలలో ప్రైవేటు పట్టా భూములలోని లేఅవుట్‌లలోని ప్లాట్ యజమానులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని కలెక్టర్‌కు తెలిపారు. ప్రభుత్వ అనుమతితో ఎన్నో యేండ్ల కిందట లేఅవుట్ లుగా అభివృద్ధి చేసిన ప్రైవేటు భూములలోని ప్లాట్లను కొత్తగా నిషేధిత ఆస్తుల జాబితాలో దర్శనమిస్తుండటంపై బిల్డర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ప్లాట్ యజమానులు,బిల్డర్లు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఆధారాలతో సహా కలెక్టర్‌కు వినితి పత్రం అందించారు. జక్క వెంకట్ రెడ్డి సారధ్యంలో కలిసిన బిల్డర్లు, రియాల్టర్లతో కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. సమస్య ఎక్కడెక్కడ ఉంది, క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ భూములను,ఆస్తులను మాత్రమే రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాలో చేర్చామని,సబ్ రిజిస్ట్రార్లతో త్వరలోనే సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరిస్తామని బిల్డర్లకు హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్,పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి,మాజీ కార్పోరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి,ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సామ సతీష్ రెడ్డి,బిల్డర్లు రమేష్, జనార్ధన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, రాజేష్ రెడ్డి,మల్లారెడ్డి, బాల్‌రెడ్డి,అరూణ్, నర్సింహ్మారెడ్డి,కోనేటి వెంకట్, యాసారం శ్రీనివాస్, మునికుంట కిరణ్ గౌడ్, అశోక్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ దృష్టికి బిల్డర్లు తీసుకెళ్లిన పలు ప్రధాన



సమస్యలు...పీర్జాదిగూడ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 46లోని బుద్దా నగర్ కాలనీలోని మొత్తం భూమి లేఅవుట్‌లుగా మార్చడం జరిగింది. ఇందులో గజం కూడా వ్యవసాయ భూమి లేదు. అయినప్పటికీ,సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నిర్వహించే రికార్డుల ప్రకారం కేవలం 31 చదరపు గజాల భూమి నిషేధిత జాబితాలో చూపిస్తుంది. దీంతో దాదాపు 400 ప్లాట్లు రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాలో చూపిస్తున్నాయి. ఫలితంగా ప్లాట్ల యజమానులు భయాందోళన చెందుతున్నారు. క్రయ విక్రయదారులు,ప్లాట్ల యజమానులు తమతమ ఆస్తులను రిజిస్టర్,తాకట్టు, బదిలీ చేసుకోలేకపోతున్నారు. సాలార్‌జంగ్ కంచా రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం. 1 (పాక్షికంగా),10,11 సీలింగ్ మిగులు భూములుగా నమోదు చేయబడ్డాయి, సీలింగ్ చర్యలు కేవలం ఆ సర్వే నంబర్లకు మాత్రమే వర్తిస్తాయి. కానీ మొత్తం భూములను రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాలో చేర్చారు. అలాగే పర్వతాపూర్ గ్రామంలోని సర్వే నెం.16, 17లను సాలార్జంగ్ కంచె రెవెన్యూ గ్రామంలో చేర్చారు. ఆయా సర్వే నంబర్ల పరిధిలోని ప్రైవేట్ యజమానులకు చెందిన భూములన్నింటినీ సెక్షన్ 22-ఏ పరిధిలో చేర్చరు. దీంతో రిజిస్ట్రేషన్లు కావడం లేదు. పర్వతాపూర్ గ్రామానికి చెందిన సర్వే నంబర్లు 26, 27,28,29లలో ఈ భూములు ఇప్పటికే'సీలింగ్ మిగులు భూమి'నుండి మినహాయించారు. ప్రభుత్వ రికార్డులలో కూడా నమోదై ఉంది. అయినప్పటికీ, ఈ సర్వే నంబర్లు ఇప్పటికీ నిషేధిత జాబితాలోనే కొనసాగుతున్నాయి, దీనివల్ల భూ యజమానులు,బిల్డర్లు, కొనుగోలుదారులు అనవసరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా నుండి సర్వే నంబర్లు 26, 27,28,29ల పరిధిలోని భూములను రిజిస్ట్రేషన్ శాఖ రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. మేడిపల్లి రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 42,భారత్‌పురి కాలనీలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద కేవలం 3,351 చదరపు గజాల భూమి మాత్రమే ఉంది. కానీ, మొత్తం సర్వే నంబర్‌ను సెక్షన్ 22-ఏ పరిధిలో చేర్చడం వల్ల నిజమైన ఆస్తి యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మేడిపల్లి రెవెన్యూ గ్రామంలోని 62 సర్వే నంబర్‌లోని లేఅవుట్‌ను హెచ్ఎండీఏ ల్యాండ్ పూలింగ్ ద్వారా'భూ సేకరణ చేసి లేవుట్ అభివృద్ధి చేశారు. ఇందులో రైతులకు ప్లాట్లు కేటాయించగా, మిగిలిన ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించారు. అయినప్పటికీ,మొత్తం సర్వే నంబర్‌ను సెక్షన్ 22-ఏ ఆంక్షల పరిధిలో ఉంచారు. సర్వే నంబర్లు 44,45,46, పిడటి కాలనీ,మేడిపల్లి రెవెన్యూ గ్రామంలో యూఎల్‌సీ కింద కేవలం 581 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ప్లాట్ నంబర్లు 95, 96 మాత్రమే ఉన్నాయి. కానీ 20 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న మొత్తం లేఅవుట్‌ను సెక్షన్ 22-A పరిధిలో చేర్చడం వల్ల వందలాది మంది నిజమైన ప్లాట్ యజమానులు



ఇబ్బంది పడుతున్నారు. పోచారం రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 50 మొత్తం 244 ఎకరాల విస్తీర్ణంలో, కేవలం 102.01 ఎకరాల భూమి మాత్రమే హౌసింగ్ బోర్డుకు చెందినది. మిగిలిన భూమి ఇప్పటికే నివాస లేఅవుట్లుగా అభివృద్ధి చేయబడింది. అయినప్పటికీ,మొత్తం సర్వే నంబర్‌ను హౌసింగ్ బోర్డు భూమిగా నమోదు చేసి,సెక్షన్ 22-A పరిధిలో చేర్చారు. అలాగే పోచారం రెవెన్యూ గ్రామంలోని సర్వే నం.2 -- 25 ఎకరాల 20 గుంటలు, సర్వే నం.6 -- 4 ఎకరాల 39 గుంటలు,సర్వే నం.7 -- 10 ఎకరాల 09 గుంటలు, సర్వే నం.8 -- 14 ఎకరాల 10 గుంటలు,సర్వే నం.9 -- 13 ఎకరాల 28 గుంటలు,సర్వే నం.10 -- 179 ఎకరాల 20 గుంటలు,సర్వే నం. 12 -- 2 ఎకరాల 02 గుంటలు,సర్వే నం. 13 -- 2 ఎకరాల 11 గుంటలు,సర్వే నం. 36 -- 80 ఎకరాల 00 గుంటలు, సర్వే నం. 41 -- 216 ఎకరాల 20 గుంటలు,సర్వే నం. 44 -- 32 ఎకరాల 00 గుంటలు,సర్వే నం. 45 -- 5 ఎకరాల 38 గుంటలు, సర్వే నం.48 -- 13 ఎకరాల 16 గుంటలు,సర్వే నం. 49 -- 9 ఎకరాల 34 గుంటలు, సర్వే నం. 50 -- 126 ఎకరాల 00 గుంటలు,సర్వే నం. 51 -- 7 ఎకరాల 26 గుంటలు సర్వే నం. 54 -- 10 ఎకరాల 37 గుంటల భూమి ఇప్పటికే లేఅవుట్లు,నివాస కాలనీలు, గృహ స్థలాలుగా అభివృద్ధి చేశారు. ఈ భూములలో మొత్తం నిర్మాణాలు ఉన్నాయి. అయినప్పటికీ, ఇవి ఇప్పటికీ సెక్షన్ 22-ఏ పరిధిలోనే ఉన్నాయి. చెంగిచెర్ల రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్లు 33,33/11, 33/12 సర్వే నం.33/1లో అటవీ, ప్రభుత్వ భూమి,స్మశాన వాటిక,విద్యుత్ సబ్‌స్టేషన్‌తో సహా ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన భూమి ఉంది. అయితే సర్వే నంబర్లు 33/2, 33/3, 33/4, 33/5, 33/6, 33/7 అనేవి ప్రైవేట్ పట్టా భూములున్నాయి. సర్వే నంబర్లు 33/8, 33/9 మరియు 33/10 అనేవి ట్రస్ట్ భూములున్నాయి. ఈ భూములు అటవీ,ప్రభుత్వ, సీలింగ్ మిగులు భూముల పరిధిలోకి రావు. కానీ నిషేధిత జాబితాలో కేవలం సర్వే నంబర్లు 33/1, 33/11, 33/12 మాత్రమే ఉన్నప్పటికీ,సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం సర్వే నంబర్లు 33/2 నుండి 33/7 వరకు ఉన్న భూముల రిజిస్ట్రేషన్‌ను అనుమతించడం లేదు. బోడుప్పల్ పరిధిలోని పలు సర్వే నెంబర్లు వక్ఫ్ బోర్డు జాబిలో చేర్చారు. ఈ సర్వే నెంబర్లను పునపరిశీలించి రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలి. దీనివల్ల నిజమైన భూ యజమానులు,ప్లాట్ కొనుగోలుదారులు,బిల్డర్లు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వీటితో పాటు ఘట్‌కేసర్,నారపల్లి, ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ల పరిధిలో రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాలో చేరిన ప్రైవేటు భూములను వెంటనే విడుదల చేయాలని కలెక్టర్‌కు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొనడం జరిగింది.

## ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం కృషి చేయాలి...

- విద్యాశాఖ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇవ్వడం హర్షనీయం.
- టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 15**విద్యాసంస్థల్లో అధిక ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం కృషి చేయాలని టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ కోరారు. సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని తన రియల్ ఎస్టేట్ కార్యాలయం నుండి విలేకరులతో మాట్లాడారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షలా ది రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ప్రస్తుతం "చదువు కునే" రోజుల నుండి "చదువు కొనే" రోజులకు మారాయని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీ నియంత్రణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం హర్ష నీయమని కొనియాడారు. ఈ విషయంపై ముఖ్య




మంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి వెళ్లకుండా తమిళనాడు , యూపీ , ఢిల్లీ రాష్ట్రాల తరహాలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఎంతోమంది ప్రజలు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చదువుల కోసం లక్షలాది రూపాయలు అప్పులు చేస్తూ అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్యను కార్పొరేట్ తరహాలో ప్రతి ఒక్క విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చొరవ తీసు కోవాలన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం వచ్చేంత వరకు విద్యార్థులు , తల్లి దండ్రులు , ఉద్య మకారులు ఉద్యమించాలని గుండు ముత్తయ్య గౌడ్ పిలుపు నిచ్చారు.

# మల్లారం కాలనీకి మౌలిక వసతులు ఎప్పుడూ?..

**● ప్రజల పక్షాన మేము ఉంటాం సిపిఐ ఎం ఎల్ పార్టీ**

**దమ్మపేట, ప్రజావాణి, జూన్ 15**దమ్మపేట మండల కేంద్రంలోని మల్లారం కాలనీ ఏర్పడి ఎన్నో సంవత్సరాలు గడిచినా, ఇప్పటికీ కనీస మౌలిక వసతులు అందక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సరైన డ్రైనేజీ వ్యవస్థ మరియు కొన్ని వీధులకు సరైన సిసి రోడ్లు కూడా లేవు ఎప్పుడో గత ప్రభుత్వంలో శాంక్షన్ రోడ్లు కూడా ఇప్పటికీ రోడ్లు వేయకుండా వదిలేశారు కనీసం కొన్ని బజారులకు అయితే మనుషులు నడిచే దారి కూడా లేకుండా చిపించిగా పెరిగిన మొక్కలే అడ్డుగా ఉన్నాయి వాటిని శుభ్రం చేసే నాధుడే లేడు అదేవిధంగా కాలనీలో ప్రభుత్వం కేటాయించిన ఇల్లు కనీసం పునాదివేసి వదిలేసిన ఇల్లులు చాలా ఉన్నాయి వాటి మీద పెరిగిన చెత్తను కూడా శుభ్రం చేసే వాళ్ళు ఎవరూ లేరు వెంటనే ఆ చెత్తను శుభ్రం చేసి ఎవరి స్థలాలను వాళ్ళు బాగు చేసుకోవాలి లేని పక్షంలో పార్టీ తరపున ఆ ఇళ్ల స్థలాలను ఇల్లు లేని వారికి కేటాయిస్తామని హెచ్చరిస్తున్నాం లేకపోవడం, మరోవైపు ఎండాకాలం ముగిసి



వర్షాకాలం వస్తుందంటే కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఎత్తైన ప్రాంతంలో ఉన్న మల్లారం కాలనీ నుంచి వర్షపు నీరు దిగువ ప్రాంతాలకు వెళ్లాల్సి ఉండగా, సరైన డ్రైనేజీ లేకపోవడంతో నీరు ఇళ్లలోకి చేరి ప్రతి సంవత్సరం భారీ నష్టాన్ని కలిగిస్తోందని చెబుతున్నారు. వర్షం కురిసిన ప్రతిసారి ఇళ్లలోకి నీరు చేరి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ప్రభుత్వం కేటాయించిన అనేక స్థలాలు ఇప్పటికీ ఖాళీగానే ఉండిపోవడంతో వాటి చుట్టూ పిచ్చిమొక్కలు విస్తరించాయి. ఈ కారణంగా దోమల బెడదతో పాటు పాములు సంచరిస్తున్నాయని, చిన్నారులు ఉన్న కుటుంబాలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఖాళీ స్థలాల నిర్వహణపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ సమస్యలపై ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేకపోయిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలానే ప్రభుత్వ అధికారులు పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోతే సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ పార్టీ ఆ ఖాళీగా ఉన్న ఇళ్లను ఇళ్ల స్థలాలను ఇల్లు లేని వాళ్లకు పార్టీ తరఫున కేటాయిస్తామని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పందూరి వీరబాబు చెప్పన్నారు.ప్రభుత్వాలు మారుతున్నాయి, అధికారులు మారుతున్నారు కానీ తమ సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని విమర్శిస్తున్నారు. మల్లారం కాలనీ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించి, వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మల్లారం కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు న్యాయం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# మహిళల స్వేచ్ఛను హరించే విధానాలను కూటమి ప్రభుత్వం చేయడంపై మండి పడ్డ పి ఓ డబ్ల్యూ జిల్లా సంఘము

- **33% మహిళా రిజర్వేషన్ అమలును తక్షణమే కేంద్ర ప్రభుత్వం చేపట్టాలి..**
- **ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగించాలి..**
- **సమస్యలపై పలాస ఆర్డిఓ కు వినతి పత్రము అందజేసిన పి ఓ డబ్ల్యు శ్రీకాకుళం జిల్లా కార్యవర్గం**

**పలాస ప్రజావాణి ప్రతినిధి** మహిళల స్వేచ్ఛ ను హరించే విధానాలకు కూటమి సర్కారు స్వస్తి పలకాలని పి ఓ డబ్ల్యూ జిల్లా కమిటి డిమాండ్ చేసింది.. ఈ మేరకు మహిళల ధీ కలసి మాకన్నపల్లి గ్రామంలో నిర్వహించిన ధర్నాలో పి ఓ డబ్ల్యు డిమాండ్ చేశారు ప్రగతిశీల మహిళా సంఘం శ్రీకాకుళం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పలాస ఆర్డీవో కార్యాలయం వద్ద, అలాగే మాకనపల్లి గ్రామంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలాస ఆర్డీవో కార్యాలయంలో ఏవో మేడం భాగ్యలక్ష్మి కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో మహిళలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించేందుకు ఒబీసీ, మైనారిటీ మహిళలకు సబ్‌కోటాలతో సహా 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు.అదేవిధంగా గ్రామీణ పేదల జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను విరమించుకోవాలని కోరారు. నిధుల కోతలు, పని దినాల తగ్గింపు, వేతనాల చెల్లింపుల జాప్యాలను నిలిపివేసి ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.






మహిళలను పిల్లలను కనే యంత్రాలుగా చూపించే విధానాలు, ప్రకటనలు, ప్రోత్సాహకాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఎన్ని పిల్లలు కనాలనేది వారి వ్యక్తిగత స్వేచ్ఛ, హక్కు అని పేర్కొన్నారు. ముగ్గురు పిల్లలకు రూ.30,000, నలుగురు పిల్లలకు రూ.40,000 వంటి ప్రోత్సాహకాల ప్రకటనలు మహిళల స్వేచ్ఛను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని విమర్శించారు. ఇటువంటి విధానాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కావున పై అంశాలపై తగిన చర్యలు తీసుకుని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బతకల ఈశ్వరమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ,జిల్లా కోశాధికారి బర్ల జానకమ్మ, జిల్లా కమిటీ సభ్యులు లత, పాల్గొన్నారు గీత అలాగే మాకనపల్లి గ్రామానికి చెందిన జానకి, హేమక్క, సావిత్రమ్మ, డిల్లమ్మ, ఇందిరా, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు..


PROGRESSIVE ORGANISATION ...
ప్రగతిశీల మహిళా సంఘం

# భువనగిరిలో బిఎల్ఏ అవగాహన శిక్షణ సదస్సు...

- **హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సచిన్ సావంత్.**
- **పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 15**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గ బిఎల్ఎలకు టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పై ప్రత్యేక శిక్షణ సదస్సు కార్యక్రమం అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో సోమ వారం రోజు ఘనంగా నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సచిన్ సావంత్ , డిసిసి అధ్యక్షులు ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి ,మున్సిపల్ చైర్మన్ తంగెళ్ల పల్లి శ్రీవాణి వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రజా స్వామ్యానికి మూలస్తంభం. ప్రతి అర్హత కలిగిన ఓటరుగా నమోదు కావడం,





వివరాలు సరైనవిగా ఉండేలా చూసుకోవడం అర్హులైన ఓట్లు పోకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే పారదర్శకమైన, ఖచ్చిత మైన ఓటరు జాబితా అవసరం.అందుకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.బిజెపి ప్రభుత్వం ఎస్ ఐ ఆర్ పేరుతో కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉండే ముస్లిం మైనార్టీ ఇతర ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తుందని బీఎల్ఏలు దానికి సంసిద్ధంగా ఉండి ఓట్లు గల్లంతవ్వకుండా చూడాల్సిన బాధ్యత బీఎల్ఏల పై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిబా పూలే--అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ ఘన ముగింపు

**● చిన్నకాల్వల జట్టుకు విజేత కిరీటం -- రూ.1 లక్ష నగదు బహుమతి**

**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 15** బీసీ జేఏసీ చైర్‌పర్సన్ దాసరి ఉష--ఆశిష్ పటేల్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి నియోజకవర్గంలో గత రెండు నెలలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జ్యోతిబా పూలే--అంబేద్కర్ జై యుగం క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా ముగిసింది.ఈ మెగా టోర్నమెంట్‌లో మొత్తం 140 జట్లు పాల్గొనగా, 1,540 మంది క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. రెండు నెలలపాటు సాగిన పోటీల్లో మొత్తం 141 మ్యాచ్‌లు నిర్వహించడం విశేషం.పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన అసెంబ్లీ స్థాయి ఫైనల్ మ్యాచ్‌లో 14వ వార్డు జట్టు, చిన్నకాల్వల జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ తుది పోరులో చిన్నకాల్వల జట్టు విజేతగా నిలిచి రూ.1 లక్ష నగదు బహుమతి, షీల్డ్‌ను కైవసం చేసుకుంది. రన్నరప్‌గా నిలిచిన 14వ వార్డు జట్టుకు రూ.50 వేల నగదు బహుమతి అందజేశారు.ముగింపు వేడుకలకు ముఖ్య



అతిథిగా హాజరైన దాసరి ఉష విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదానికే పరిమితం కాకుండా యువతలో క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు."క్రీడా స్ఫూర్తితోనే సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత క్రీడల్లోనూ రాణించి సమాజాభివృద్ధికి తోడ్పడాలి. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలి" అని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, మహిళా కన్వీనర్ సిరవేన స్వప్న, 20వ వార్డు మాజీ కౌన్సిలర్ రెవల్లి స్వామి, 14వ వార్డు కౌన్సిలర్ అస్లాం పర్వేజ్, చిన్నకాల్వల బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కృష్ణారావు, సీనియర్ క్రికెటర్లు రాధాస్వామి, శ్రావణ్, అసెంబ్లీ కోఆర్డినేటర్లు అబ్దుల్ మాలిక్, ముల్మూరి శేఖర్, భూమేష్, పట్టణ ఆర్గనైజర్లు ఆడమ్ బబ్బి,బొజ్జ శ్రావణ్,మండల ఆర్గనైజర్లు శ్రావణ్, మహేష్,అరవింద్,రాహుల్,సాగర్,అజీమ్‌తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎం.పి.పి.ఎస్ కోదండపురం మూత బడిన పాఠశాల పునఃప్రారంభం.. పాల్గొన్న ఎం.ఈ.ఓ, గ్రామ సర్పంచ్



**దేవరకొండ ప్రజావాణి ప్రతినిధి జూన్ 15** గుడిపల్లి మండలంలోని స్థానిక కోదండపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (MPPS) మూడు సంవత్సరాల విరామం తర్వాత మళ్లీ ఘనంగా పునఃప్రారంభమైంది. విద్యార్థుల సంఖ్య తగ్గడం మరియు ఇతర సాంకేతిక కారణాల వల్ల గత మూడేళ్లుగా ఈ పాఠశాల మూతపడిన సంగతి తెలిసిందే. గ్రామస్తుల కోరిక మేరకు, విద్యాశాఖ అధికారుల చొరవతో పాఠశాలను సోమవారం తిరిగి ప్రారంభించారు.ఈ పునఃప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి (వీజూూ) గ్రామ సర్పంచ్ విచ్చేశారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి పాఠశాలను అధికారికంగా ప్రారంభించారు.సర్పంచ్ గారు మాట్లాడుతూ "మా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల మళ్లీ తెరుచుకోవడం చాలా సంతోషకరం. గ్రామాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలనేదే మా సంకల్పం. తల్లిదండ్రులంతా తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా అన్ని వసతులు ఉన్న మన ప్రభుత్వ పాఠశాలకే పంపించాలి. పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తాం."మండల విద్యాశాఖాధికారి (వీజూూ) గారి మాటల్లో:"మూడు సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలను పునఃప్రారంభించడం ఆనందంగా ఉంది. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు మరియు మధ్యాహ్న భోజన వసతిని తక్షణమే ఏర్పాటు చేశాం. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఇక్కడ నాణ్యమైన బోధన అందుతుంది. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బడి వయసు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించాలి." విద్యార్థులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ:పాఠశాల మళ్లీ ప్రారంభం కావడంతో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తొలిరోజు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఎం.ఈ.ఓ మరియు సర్పంచ్ గారలు స్వీట్లు పంపిణీ చేసి, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి క్లస్టర్ రిసోర్స్ పర్సన్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు మరియు గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్, అంగన్వాడి ఆయా మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై తండ్రి డబ్బులు ఇవ్వకపోవడంతో చెరువులో దూకి వ్యక్తి మృతి.





**తవణంపల్లి జూన్ 15 ప్రజావాణి :** తవణంపల్లి మండల కేంద్రంలోని తెల్ల గుండ్లపల్లి అరుంధతి వాడ గ్రామానికి చెందిన రవి 52, చెరువులో దూకి మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా తవణంపల్లి ఎస్సై రమేష్ బాబు వివరాల మేరకు తెల్ల గుండ్లపల్లి అరుంధతి వాడ గ్రామానికి చెందిన రవి 52,తండ్రి మునస్వామి, మృతుడు రవికి మద్యం అలవాటు ఉండేది. గత ఆరు నెలల క్రితం మద్యానికి బానిసై మద్యం మత్తులో ఉన్నప్పుడు అతను తెల్ల గుండ్లపల్లి సమీపంలో ఉన్న చెరువులో చెరువులో దూకాడు. ఆ సమయంలో స్థానికులు చూసి వెంటనే అతనిని రక్షించడం జరిగింది. అయినా మృతుడు తీరు మారలేక మద్యం చెడు అలవాటుకు లోనై సోమవారం అతని తండ్రి మునస్వామి తండ్రి దగ్గరికి వెళ్లి వెంటనే డబ్బు కావాలని అడిగాడు. తండ్రి తన దగ్గర డబ్బులు లేవని చెప్పడంతో వెంటనే రవి అసహనానికి గురై ఎవరు డబ్బు ఇవ్వకపోవడంతో అతను తీవ్ర నిరాశ,ఆవేదనకు గురై గ్రామ సమీపంలోని అదే చెరువులో నీటిలో దూకి మునిగిపోవడం జరిగింది. స్థానికులు కాపాడడానికి ప్రయత్నించగా వీలు కాకపోవడంతో, వెంటనే అగ్నిమాపక శాఖ, పోలీసుల సహాయంతో అతని మృతదేహాన్ని బయటకు తీయడం జరిగింది. ఊపిరి ఆడక అతను మరణించడం జరిగింది. ఈ విషయమై వారి కుమార్తె దీప ఇచ్చిన ఫిర్యాదు మేరకు తవణం పల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి ప్రస్తుతం దర్యాప్తులో ఉందని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు.

# మూత పడిన పాటశాల పున ప్రారంభం

- **విద్యార్థులకు స్టడీ స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న**
- **ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి**
- **కార్యక్రమానికి విచ్చేసిన భూపాలపల్లి డి ఇ వో రాజేందర్ ఏం ఈ ఓ రాజు సర్**



**గోరికొత్తపెల్లి మండల రిపోర్టర్ మే 15( ప్రజావాణి):-**భూపాలపల్లి జిల్లా గోరికొత్తపెల్లి మండలంలోని రామ గుండాలపల్లి గ్రామంలో పాఠశాల మూత పడింది ఈ విద్యా సంవత్సరం మళ్లీ పాటశాల ను పునః ప్రారంభించారు ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ పైరు కు పచ్చదనం ఎంత ముఖ్యమో గ్రామానికి పాఠశాల అంతే ముఖ్యం అన్నారు ఈ కార్యక్రమం లో ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి పాల్గొని పిల్లలకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు అలాగే ఈ పాటశాల పున ప్రారంభం గురించి చొరవ తీసుకున్న యువకులు జూపాక మహేష్ గ్రామ సర్పంచ్ ఏడెల్లి మోహన్ రెడ్డి గ్రామ వార్డు సభ్యులు మరియు గ్రామ అంగన్వాడీ టీచరు సుమలత అలాగే విత్‌ఔట్ సాలరీ తో గ్రామం కోసం టీచరు గా ముందుకొచ్చిన బి ఇ డి గ్రాడ్యుయేట్ ముడుతనపెల్లి రాకేష్ గ్రామ పెద్దలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు అందరూ హర్షం వ్యక్తం చేశారు

# బడి ఈడు బాలికలను పాఠశాలలో చేర్పించిన విద్యాశాఖ అధికారులు



**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 15**బడికి దూరమైన, చదువు మధ్యలో నిలిచిపోయిన బడి ఈడు బాలికలను తిరిగి విద్యాబాట పట్టించేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా విద్యాశాఖ అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త ఆదేశాల మేరకు చౌడేపల్లి మండలంలోని మేకల చిన్నేపల్లి గ్రామ యానాది కాలనీలో ప్రత్యేక పర్యటన నిర్వహించి ఇద్దరు బాలికలను పాఠశాలలో చేర్పించారు.ఈ సందర్భంగా ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ ఉలవల వెంకటరామయ్య, ఎంఈవోలు కేశవరెడ్డి, తిరుమలమ్మ మాట్లాడుతూ యానాది కాలనీలో బడి ఈడు పిల్లలుగా ఉన్న పాపులమ్మ, అనిత రాజేశ్వరి అనే బాలికలను గుర్తించినట్లు తెలిపారు. విద్య యొక్క ప్రాముఖ్యత, భవిష్యత్తులో చదువు వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థినులు, వారి తల్లిదండ్రులకు వివరించి వారిని పాఠశాలకు పంపేందుకు ఒప్పించినట్లు చెప్పారు.అనంతరం ఆ ఇద్దరు బాలికలను మేకల చిన్నేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతిలో చేర్పించి, ప్రభుత్వ పథకాల కింద సమదుస్తులు, పాఠ్యపుస్తకాలను అందజేసినట్లు వెల్లడించారు.ప్రతి బడి ఈడు బాలుడు, బాలిక తప్పనిసరిగా విద్యను అభ్యసించేలా చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ చంద్రశేఖర్, సీఆర్పీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని కాటేజీలు స్వాధీనం



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 15 (ప్రజావాణి)** శ్రీశైలదేవస్థానంలో కుటీరనిర్మాణం పథకం కింద దాత నిర్మించిన కాటేజీని దేవస్థానానికి అప్పగించని విషయమై తేది:14.06.2026న పలు దినపత్రికలలోనూ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలోనూ వార్త ప్రచురితమైనది. ఇందు విషయమై వివరించునది ఏమనగా, యాత్రికుల వసతి కల్పనలో భాగంగా దేవస్థానం కుటీర నిర్మాణ పథకాన్ని నిర్వహిస్తోంది. ఈ పథకంలో ముందుగా దేవస్థానం దాతలకు నిర్ణీత స్థలాన్ని కేటాయిస్తుంది. ఆ స్థలంలో దాతలు దేవస్థానం ఆమోదించిన నిర్మాణ ప్లానుకు అనుగుణంగా దాతలు కాటేజీని నిర్మించి దేవస్థానానికి అప్పగించి వలసి వుంటుంది. ఇప్పటి వరకు దేవస్థానం ఆధీనంలో మొత్తం 42 కాటేజీలను దాతలు నిర్మించడం జరిగినది.కాగా నిర్మాణం పూర్తి అయినప్పటికీ దేవస్థానానికి కాటేజీలు అప్పగించని విషయమై ఇటీవల దేవస్థానం ఇంజనీరింగ్ మరియు రెవెన్యూ విభాగాలు సంయుక్త తనిఖీలు చేపట్టి మొత్తం 8 కాటేజీలు దేవస్థానానికి అప్పగించనట్లుగా గుర్తించడమైనది.వీటిలో ఆరు కాటేజీలు నిర్మాణం పూర్తయినప్పటికీ దేవస్థానానికి అప్పగించడం జరిగి వుండలేదు. కాగా 13వ తేదీ రాత్రి దేవస్థానం ఒక కాటేజీని దాతల నుండి స్వాధీనం చేసుకోవడం జరిగింది.మరో రెండు కాటేజీలు గతంలో అప్పగించినప్పటికీ, మరమ్మతుల కోసం తిరిగి దాతలకు అప్పగించడం జరిగినది.కాగా ఈ విషయమై నిర్మించబడిన కాటేజీలను వెంటనే దేవస్థానానికి అప్పగించవలసినదిగా దాతలకు నోటీసులు కూడా జారీ చేయడం జరిగినది.కాగా నిన్న (14.06.2026) దాతల ఆధీనంలోనే ఉన్న మొత్తం ఏడు కాటేజీలను ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు మరియు పలువురు ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో దేవస్థానం అధికారులు స్వాధీనం చేసుకోవడం జరిగినది. కాగా ఈ ఏడు కాటేజీలను కూడా దినసరి బాడుగపై భక్తులకు వసతి కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి.

# విద్యార్థినులకు ఉచిత యూనిఫాంల పంపిణీ





**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 15**మండల కేంద్రంలోని జెడ్‌పీ గర్ల్స్ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు ఉచిత యూనిఫాంల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఉమాశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో అధ్యాపకులు తమ సొంత నిధులతో విద్యార్థినులకు రెండు జతల యూనిఫాంలను అందజేశారు.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ అమరనాథ రెడ్డి మాట్లాడుతూ బాలికలు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం వృత్తి విద్యా కోర్సుల్లో చేరి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, కళాశాలలో అంకితభావంతో పనిచేస్తున్న పీజీటీ అధ్యాపకుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గత విద్యా సంవత్సరంలో ఈ కళాశాలలో చదివిన ఐదుగురు విద్యార్థినులు టీచర్ ట్రైనింగ్‌కు ఎంపిక కావడం, మరో పది మంది విద్యార్థులు ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించి బీటెక్‌లో ప్రవేశాలు పొందడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. బాలికల కోసం ప్రత్యేకంగా ఇంటర్మీడియట్ విద్య అందిస్తున్న ఈ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, ప్రతి విద్యార్థినికి ఉచిత యూనిఫాంలతో పాటు పాఠ్యపుస్తకాలు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుమార్తెలను కళాశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో అధ్యాపకులు ఆనంద్, మునిరాజ, విజయలక్ష్మి, పరిమళ, సుదర్శన్, అమరనాథ రెడ్డి, రాజన్న, సోమశంకర్, రామన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రజలు నారీ శక్తి, కొత్త చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది..





**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస మండలము లొద్దభద్ర గ్రామములో ఎస్ఐ ఆర్.నరసింహామూర్తి ప్రత్యేక కార్యక్రమము చేసారు.శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో నీ పలాస మండలంలోని లోద్దభద్ర గ్రామశీ సందర్శించి, గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి నారీ శక్తి గురించి, కొత్త చట్టాల గురించి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా అవగాహన కల్పించి, గ్రామంలో దేవాలయాలు, మసీదులు, చర్చ్ లు ఏమైనా ఉంటే వాటికి సీసీ కెమెరాలు అమర్చమని, అదేవిధంగా గ్రామంలో ఏమైనా పండుగలు గాని, ఉత్సవాలుగాని జరిగినప్పుడు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వమని తెలియచేయయడం జరిగింది. అదేవిధంగా సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్, పేకాట, గంజాయి, నాటు సారా అక్రమ రవాణా మరియు అమ్మకం గురించి అవగాహన కల్పించి, బాల్యవివాహాలు, మహిళలపై జరుగు నేరాలు, 112 కాల్ ఉపయాగం, మొదలైన వాటి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం అయినది.

# బడులు ప్రారంభ నేపథ్యంలో పాఠశాలలను పరిశీలించిన అదనపు కలెక్టర్...







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 15** పాఠశాలలు పునఃప్రారంభం నేపథ్యంలో ఎం.పి.పి.ఎస్ పాఠశాలను పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు. సోమవారం రోజు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని భాగాయత్ ఎం.పి.పి.ఎస్ పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు , తరగతి గదుల పరిశుభ్రత , తాగునీటి వసతి , మరుగు దొడ్ల నిర్వహణ , విద్యుత్ సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు పరి శుభ్రమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని , పాఠశాల ప్రారంభం కావడం తో విద్యార్థులకు ఎటు వంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని మండల అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# టెక్కలిపట్నంలో రైతులకు విత్తనాల పంపిణీ చేసిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

- రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే గౌతు శిరీష

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస మండలం టెక్కలిపట్నంలో నిర్వహించిన రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రగౌతు శిరీష పాల్గొని రైతులకు విత్తనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మరియు ఇతర వ్యవసాయ సదుపాయాలను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు వాతావరణ పరిస్థితులను గమనించి పంటల సాగు చేపట్టాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటించాలని కోరారు.వ్యవసాయ శాఖ ఏడీఈ శారద గారు మాట్లాడుతూ, రైతులు సంప్రదాయ వ్యవసాయ విధానాలతో పాటు ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై దృష్టి సారించాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని అవసరానికి అనుగుణంగా పరిమితం చేసి, శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే భూమి సారవంతత పెరగడంతో పాటు మంచి దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.వ్యవసాయ అధికారి (ఏఓ) కిల్లి పోలారావు మాట్లాడుతూ, రైతులకు యూరియా, డి.ఏ.పి వంటి ఎరువులు ఆన్‌లైన్ విధానంలో అందజేయబడతాయని తెలిపారు. రైతుల ఆధార్ అనుసంధాన వివరాలు, ఈ-పంట నమోదులు మరియు వారి పేరు మీద నమోదైన భూమి విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకొని



ఎరువుల పంపిణీ జరుగుతుందని వివరించారు. అందువల్ల రైతులు తమ భూమి వివరాలు, ఈ-పంట నమోదులను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు.మండల పీఏసీఎస్ అధ్యక్షులు వంకల కుర్మారావు మాట్లాడుతూ, రైతులకు అవసరమైన వ్యవసాయ రుణ సదుపాయాలను సహకార సంఘాల ద్వారా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గౌతు శిరీష గారు తెలిపారు. రైతులు ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ శాఖ సూచనలను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏపిటిపిసి చైర్మన్ వజ్జ బాబు రావు గారు, ఏఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు గారు,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు గారు, గ్రంథాలయ చైర్మన్ పీరికట్ల విట్టల్ , వంకల కుర్మారావు ,కుత్తుం లక్ష్మణరావు , బడ్డ నాగరాజు గారు, సప్ప నవీన్ గురిటి






సూర్యనారాయణ వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎయిమ్స్ గుడి భూమి పరిరక్షణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి...

- టైగర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్ పంజాల సురేష్ గౌడ్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 15**యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని ఎయిమ్స్ ఆసుపత్రి ఆవరణలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయానికి చెందిన భూమి , దేవాలయ ఆస్తులు , ఆధ్యాత్మిక వారసత్వాన్ని పరి రక్షించేందుకు భక్తులు , గ్రామ పెద్దలు , ప్రజల సహకారంతో ప్రత్యేక దేవాలయ పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని టైగర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు , సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీబీనగర్ రంగాపురం ఎయిమ్స్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఆధ్యాత్మిక క్షేత్రమని , బీబీ నగర్ మండలంలోని 34 గ్రామ పంచాయతీల ప్రజలతో పాటు హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ప్రయాణించే వేలాది మంది భక్తులు నిత్యం స్వామి వారిని దర్శించుకుంటారని తెలిపారు. దేవాలయానికి గతంలో 73 సర్వే నెంబర్ లో సుమారు 2 ఎకరాల 35 గుంటల భూమి కేటాయించ బడినట్లు పాత రికార్డులు , స్థానిక ప్రజల వాంగ్మూలాలు సూచిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ భూమి దేవాలయ అవసరాలు , భక్తుల సౌకర్యాలు మరియు భవిష్యత్ అభివృద్ధి కోసం పరి రక్షించబడాలని ఆయన అన్నారు. గతంలో చిన్న స్థాయిలో ఉన్న ఈ దేవాలయం,స్థానిక భక్తులు , బాంబినో కంపెనీ యాజమాన్యం సహకారం తో గత మూడు దశాబ్దాలు గా అభివృద్ధి చెంది నేడు ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా మారిందని తెలిపారు. నిత్యం ధూప , దీప,నైవేద్యల కార్య క్రమాలు నిరంతరాయంగా కొనసాగుతు న్నాయని వివరించారు. ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి,ఎయిమ్స్ బీబీనగర్ డైరెక్టర్ డాక్టర్ శ్రీహరికి పలుమార్లు వినతి పత్రాలు సమర్పించి , దేవాలయానికి సంబంధించిన భూమి అంశాన్ని పరిశీలించి,దేవాలయ భూమిని దేవాలయానికే ప్రత్యేకం గా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిం దన్నారు. అలాగే గతంలో అయ్యప్ప స్వామి భక్తులు , స్థానిక



historical significance of the temple, the sentiments of devotees, and the need for peaceful access to the place of worship may also be taken into consideration.

Therefore, we respectfully request your good office to:

1. Examine the records and status of the land historically associated with the temple.
2. Facilitate a joint inspection involving the Revenue Department, Endowments Department and AIIMS authorities.
3. Ensure a safe, convenient, and permanent access pathway for devotees visiting the temple.
4. Protect the historical, cultural, and religious significance of the temple.
5. Explore an amicable and lawful solution that safeguards both the interests of AIIMS and the religious sentiments of devotees.

We believe that a mutually acceptable resolution will strengthen harmony between the institution and the local community while preserving a place of worship that has been cherished by generations of devotees.

We, therefore, request your kind intervention and favorable consideration of this representation in the larger public interest.

Thanking You,

Yours faithfully,

(Panjala Suresh Goud)
President, Tiger Charitable Trust
State Chairman, Social Welfare

On behalf of Devotees and Local Residents of
Bibinagar Rangapuram Sri Anjaneya Swamy Temple

Place: Bibinagar,Yadadri Bhongiri Telangana-508126
Date: _/_/ 2026

Enclosures:




ప్రజలు కూడా ఇదే అంశంపై జిల్లా పరిపాలనకు వినతిపత్రాలు సమర్పించిన విషయాన్ని గుర్తు చేశారు. భక్తుల ఆకాంక్షలను గౌరవిస్తూ దేవాలయ భూమి అంశం పై రెవెన్యూ , ఎండోమెంట్స్ శాఖలు , సంబంధిత అధికారులతో సంయుక్త సర్వే నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. దేవాలయ పరి రక్షణ కోసం అన్ని గ్రామాల భక్తులు , సామాజిక



To
The Director,
All India Institute of Medical Sciences (AIIMS) Bibinagar
Bibinagar, Yadadri Bhuvanagiri District, Telangana.

Subject: Representation for Protection of the Land, Access Path and Heritage of Bibinagar Rangapuram Sri Anjaneya Swamy Temple

Respected Sir/Madam,

I, Panjala Suresh Goud, President of Tiger Charitable Trust and State Chairman, Social Welfare, respectfully submit this representation on behalf of local devotees, village elders, and members of the public regarding the welfare and preservation of **Bibinagar Rangapuram Sri Anjaneya Swamy Temple>.

The Sri Anjaneya Swamy Temple located at Rangapuram, Bibinagar Mandal, is a revered place of worship with a history spanning several centuries. The temple holds immense spiritual, cultural, and historical significance for the people of the region. Devotees from all 34 Gram Panchayats of Bibinagar Mandal regularly visit the temple. In addition, due to its strategic location along the Hyderabad–Warangal National Highway, thousands of devotees and travelers from different parts of Telangana and neighboring areas visit the temple throughout the year.

According to information shared by local elders and devotees, the temple originally existed as a small shrine several decades ago. Over the past nearly 30 years, the temple has been maintained and supported by local devotees along with the management of Bambino Agro Industries Limited, whose contributions have played a significant role in the temple's development. The daily religious rituals, including Dhoopa, Deepa, and Naivedyam, were supported and maintained with the cooperation of the company and devotees. Through the collective efforts of the local community and the company's management, the temple gradually developed into the prominent spiritual center that it is today.

It is also understood from local sources that approximately two acres of land were allotted to the temple by the Bhoodan Board in the past for the benefit, maintenance, and development of the temple. The devotees believe that this land has traditionally been associated with the temple and forms an integral part of its heritage and religious activities.

At present, concerns have been raised by devotees regarding restrictions and difficulties in accessing the temple premises. Such issues may lead to inconvenience for devotees and create avoidable misunderstandings in the future. Considering the growing number of devotees visiting the temple every day, especially during Tuesdays, Saturdays, Hanuman Jayanti, and other religious occasions, there is a genuine need to ensure proper access and facilities for worshippers.

We highly appreciate the invaluable healthcare services being rendered by AIIMS Bibinagar to the people of Telangana and the nation. At the same time, we humbly request that the

సంస్థలు , యువత పెద్ద లను కలుపుకొని "రంగా పురం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ పరిరక్షణ కమిటీ" ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.ఈ కమిటీ ద్వారా దేవాలయానికి సంబంధించిన భూమి , ఆస్తులు , సంప్రదాయ హక్కులు భక్తుల ప్రయోజ నాలను చట్టబద్ధంగా పరిరక్షించే కార్యక్రమాలు చేపట ట్టనున్నట్లు తెలిపారు.దేవాలయం అనేది కేవలం ఒక ప్రార్ధనా స్థలం మాత్రమే కాదు. ఇదిమన సంస్కృతి , సంప్రదాయం , విశ్వాసం.. భవిష్యత్ తరాలకు అందించాల్సిన ఆధ్యాత్మిక వారసత్వం. అందుకే దేవాలయానికి సంబంధించిన భూమిని , దేవాలయ హక్కులను భక్తుల ప్రయోజనాలను కాపాడుకోవడం ప్రతి భక్తుని బాధ్యత అని పంజాల సురేష్ గౌడ్ అన్నారు. ప్రజలందరూ ఐక్యంగా ముందుకు వచ్చి దేవాలయ పరిరక్షణ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని టైగర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్ భక్తులకు ప్రజానీకానికి పిలుపు నిచ్చారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి...

- పూరీ గుడిసెలు,డేరా, రేకుల షేడ్,పెంకుటిల్లో నివసించే వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.
- హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 15**నిరుపేద కుటుంబ లైన పూరీ గుడిసెలు , డేరా , రేకుల షేడ్ , పెంకుటిల్లో నివసించే వారిని గుర్తించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు .ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు వి.సి హాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి పై మున్సిపల్ కమిషనర్లు , ఎంపీడీవో, ఏఈలు , గృహ నిర్మాణ శాఖ అధికారులతో హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్ , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా హౌసింగ్ కార్పొరేషన్ ఎండి మాట్లాడుతూ జిల్లాకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఆయా మండలాల వారీగా సమీక్షిస్తూ , ఇప్పటి పురోగతిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు




వేగవంతం అయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాల న్నారు. జిల్లా లోని అన్ని నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో , పూర్తయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. గృహ ప్రవేశాలు పురోగతిని త్వరగా పూర్తిచేయాలని అని ఆదేశించారు. 2 వ విడత లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు.మండలాలలో నిరుపేదలైన పూరి గుడిసెలలో , డేరా , రేకులు , పెంకుటిల్లు



ఇండ్ల లో నివసించే వారిని గుర్తించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇండ్లు కూడా సరిగా లేకుండా నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి , హౌసింగ్ పీడీ అలివేలు , ఎంపీడీవోలు , మున్సిపల్ కమిషనర్లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# వెలుగుమట్ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**వెలుగుమట్ల లబ్ధిదారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోని, త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.సోమవారం వెలుగుమట్ల లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారులతో నిర్మాణంలో ఉన్న ఇండ్ల ప్రస్తుత పరిస్థితుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాల పనుల పై పలు సూచనలు చేశారు. నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల దశలను ప్రత్యక్షంగా పరిశీలించి, లబ్ధిదారులకు ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను వేగవంతం చేసేలా అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయని, పునాదులు, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత, స్లాబ్ దశలో, నిర్మాణం పూర్తిగా పూర్తయిన తర్వాత మొత్తంగా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వ అర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించుటకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ అన్నారు.లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు కొనసాగించేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పనులు ఆలస్యం కాకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేసి లబ్ధిదారులకు గృహాలను ప్రారంభోత్సవం కు సిద్దం చేయాలని అన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా వడ్డెర యూత్ ఉపాధ్యక్షుడిగా

- సుర ప్రేమానంద్ నియామకం



**బెజ్జంకి,జూన్ 15(ప్రజావాణి)ద:** తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షుడు ఐలమాలు సుర ప్రేమానంద్‌ను సిద్దిపేట జిల్లా యూత్ ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా సుర ప్రేమానంద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఐలమాలకు కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర యువత సమస్యల పరిష్కారం, సంఘం బలోపేతం, యువతను సంఘం కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు.ఈ నియామకాన్ని వడ్డెర సంఘం నాయకులు, యువత స్వాగతిస్తూ సుర ప్రేమానంద్‌కు అభినందనలు తెలిపారు. సంఘ అభివృద్ధి కోసం ఆయన సమర్థవంతంగా పనిచేసి జిల్లా స్థాయిలో వడ్డెర యువతకు సేవలందించాలని ఆకాంక్షించారు.

# ముదిగొండలో ఘనంగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



**ముదిగొండ జూన్ 15 ప్రజావాణి ప్రతినిధి**ముదిగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను మండల అధ్యక్షులు గుడిపూడి బుచ్చిరామయ్య ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భట్టి విక్రమార్క ప్రజాసేవలు, అభివృద్ధి పట్ల ఆయన నిబద్ధతను కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు మధిర నియోజకవర్గ అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. భట్టి విక్రమార్కకు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్‌కు షాక్.. బీఆర్ఎస్‌లో చేరిన నల్లవల్లి ఎన్ఎంఆర్ టీమ్ సభ్యులు

- ఆదర్శ్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు




**పటాన్‌చెరు,జూన్ 15(ప్రజావాణి) :**గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎన్ఎంఆర్ టీమ్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.గుమ్మడిదల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ పోచయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో నల్లవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎన్ఎంఆర్ టీమ్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా, ఆదర్శ్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ,బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. రానున్న రోజుల్లో పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు:
మధు, హర్ష, అనిల్ కుమార్, అరుణ్ తేజ, సాయి, శ్రీకాంత్, శ్రీను, హరీష్, నరేష్, సాజిద్ ఖాన్.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామానికి చెందిన పలువురు యువకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నగర్ లో కాళీ బిందెలతో మహిళల నిరసన



**తంగళ్లపల్లి ప్రజావాణి జూన్ 15** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం కేసీఆర్ నగర్‌లో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చడంతో మహిళలు కాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసన చేపట్టారు. గత మూడు రోజులుగా గ్రామానికి తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన మహిళలు కాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు.తమకు వెంటనే తాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ మూడు గంటలకుపైగా నిరసన కొనసాగించిన మహిళలు, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ నగర్‌లో తాగునీటి సమస్యతో పాటు పలు మౌలిక వసతుల సమస్యలు నెలకొన్నాయని, పలుమార్లు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోయిందని ఆరోపించారు. అదేవిధంగా కాలనీలో పేరుకుపోతున్న చెత్తను తొలగించేందుకు 15 రోజులకు ఒకసారి మాత్రమే ట్రాక్టర్‌ను పంపుతున్నారని, దీంతో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి ప్రజలు అనారోగ్య సమస్యల కు గురవుతున్నారని మహిళలు తెలిపారు.జిల్లా అధికారులు ప్రజల సమస్యలను పట్టించు కోవాలని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు పారిశుధ్య చర్యలను మెరుగుపరచాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు ఉన్నట్టా లేనట్టా వ్యవహరిస్తున్నారని మహిళలు నిరసన సందర్భంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

# అమావాస్య సందర్భంగా స్వర్ణగిరిలో శ్రీ సుదర్శన నారసింహ హవనం...

- పద్మావతి అమ్మవారికి నవకలశ పంచామృత అభిషేకాలు.
- అంగరంగ వైభవంగా స్వర్ణగీరీషున్నీ కళ్యాణ మహోత్సవం.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 15** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్య క్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో సోమవారం రోజు మృగశిర నక్షత్రం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారి కి నవకలశ పంచామృత అభిషేకాన్ని అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు. సకల దోష నివారణార్థం అమావాస్యని పురస్కరించుకొని స్వర్ణగిరి క్షేత్రంలో శ్రీ సుదర్శన నారసింహ హవనంను శోభాయ మానంగా నిర్వ హించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యుల దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడ వీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్య మానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనం ఇవ్వగ స్వామివారికి కర్పూర మంగళహారతులను సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకుని దివ్యాను భూతిని పొందినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీ కృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు:



**అశ్వారావుపేట,ప్రజావాణి న్యూస్ జూన్ 15:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు చేపట్టి భట్టి విక్రమార్క గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ముందుగా అశ్వారావుపేట రింగ్ రోడ్డులోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా కాంగ్రెస్ పార్టీ సేవా దృక్పథాన్ని చాటుకుంది.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు బండారు మహేష్, అశ్వారావుపేట ఆర్యవైశ్య సంఘ బాధ్యులు మరియు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జల్లిపల్లి దేవరాజు, అశ్వారావుపేట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తమ్మిశెట్టి పోసి, మండల సేవాదళ్ కార్యదర్శి సుకూర్, కొప్పుల శ్రీను, ఎస్టీ సెల్ నాయకులు సింహాచలం, మాడి గంగరాజు, మధు, రాము తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషిని కొనియాడుతూ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# తెలుగు వెలుగు జాతీయ పురస్కారం నందిఅవార్డు అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ బొనగాని యాదగిరి

- తెలుగు వెలుగు సాహితి వేదిక
- తెలంగాణ రాష్ట్రఅవతరణ దినోత్సవ
- ప్రపంచ ప్రఖ్యాత ఆచార్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత శాంతి కృష్ణ



**జమ్మికుంట జూన్ 15 ( ప్రజావాణి)**జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బొనగాని యాదగిరి ప్రతిష్టాత్మకమైన తెలుగు వెలుగు జాతీయ పురస్కారం నంది అవార్డును అందుకున్నారు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హన్మకొండలోని టీఎన్జీవో భవన్ లో ఈ అవార్డు ప్రధానోత్సవం జరిగింది. గత రెండున్నర దశాబ్దాలుగా యాదగిరి పత్రికా రంగంలో సామాజిక సేవా రంగంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశారువిశ్వ కళావిరాట్ బ్రహ్మశ్రీ వంగాల శాంతి కృష్ణ ఆచార్య, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మశ్రీ అడ్లూరు వెంకటేశ్వర్లు కార్యనిర్వాహకులు కాసుల కిరణ్ కుమార్ డాక్టర్ వనపర్తి పద్మావతి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత బొనగాని యాదగిరి మాట్లాడుతూతన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందించడం ఎంతో సంతోషంగా ఉందని ఇది తనపై బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారుతెలుగు వెలుగు సాహితీ వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రపంచ ప్రఖ్యాత ఆచార్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత శాంతి కృష్ణ కార్యనిర్వాహకులు కాసుల కిరణ్ కుమార్ అద్దంకి నాగరాజు ఆచార్య పోలోజు రాజ్ కుమార్ ఆకారపు రమేష్ మునిగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

- నకిలీ నంబర్ ప్లేట్ అమర్చిన ఘనుడు.



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి** ఇతరుల డిడి పై ఇసుక రవాణా చేయాలని ఆలోచనతో నకిలీ నంబర్ ప్లేట్ అమర్చి ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్ ని ముస్తాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ముస్తాబాద్ మండలం తుర్కపల్లి మానేరు వాగు నుండి ఉదయం 11 గంటల సమయంలో, ఒక ట్రాక్టర్ పేరుపై డీడీ చెల్లించి, మరో ట్రాక్టర్‌కు నకిలీ నంబర్ ప్లేట్ అమర్చి అక్రమంగా ఇసుక తవ్వి లోడ్ చేసిన అక్రమంగా ఇసుక లోడ్‌తో ముస్తాబాద్ కు వెళ్తున్న ట్రాక్టర్‌ను పోతుగల్ గ్రామం వద్ద పోలీసులు తనిఖీ చేసి పట్టుకున్నారు. విచారణలో నకిలీ నంబర్ ప్లేట్ ఉపయోగించి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించారు.ఈ ఘటనపై ట్రాక్టర్ డ్రైవర్‌తో పాటు యజమానిపై కూడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై జ్యోతి తెలిపారు.

మంగళవారం, జూన్ 16, 2026
ప్రజావాణి తెలుగు డైలీ



# మానవత్వానికి చిరునామా ఎండిఆర్ ఫౌండేషన్

● ఒకే రోజు ఇద్దరు అనాధలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన సేవా సంస్థ



**పటాన్చెరు, జూన్ 15(ప్రజావాణి) :** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రపురం, ఇస్నాపూర్ ప్రాంతాల్లో మరణించిన ఇద్దరు అనాధ యాచకులకు బంధువులు, ఆప్తులు ఎవరూ లేకపోవడంతో ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి అంత్యక్రియలను గౌరవప్రదంగా నిర్వహించారు. మానవత్వాన్ని చాటిచెప్పే ఈ సేవా కార్యక్రమం స్థానికులను కదిలించింది. సమాజం మరచిపోయిన వారికీ చివరి ప్రయాణంలో అండగా నిలవాలనే ఉద్దేశంతో ఎండిఆర్ ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి అంత్యక్రియల ఏర్పాట్లు చేశారు. పుట్టినప్పుడు స్వాగతం పలికే వారు ఎందరో ఉన్నా, చివరి వీడ్కోలులో తోడుగా నిలవడం నిజమైన మానవత్వానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. అనాధలుగా జీవించి, మరణించిన తర్వాత కూడా దిక్కులేని పరిస్థితుల్లో ఉన్న వారికి సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. "మనిషి మరణానంతరం కూడా అతని గౌరవాన్ని కాపాడటం అత్యున్నత సేవ" అనే భావనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎండిఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఎండిఆర్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలకు స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. అనాధలకు అండగా నిలుస్తూ మానవీయ విలువలను కాపాడుతున్న ఈ సంస్థ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు.

# డిప్యూటీ సీఎంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి అబ్జర్వర్...

● పోత్నక్ ప్రమోద్ కుమార్.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 15** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఆర్థిక శాఖ పీపుల్స్ మార్చ్ రథసారథి భట్టి విక్రమార్క మల్లుకు జన్మదినం సందర్భంగా హైదరాబాద్ మహాత్మ జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , పీసీసీ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి నియోజకవర్గం అబ్జర్వర్ పోతున్న ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో బట్టి విక్రమార్కకి శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ఇందిరమ్మ పాలనను సర్వే రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన నూతన సాంకేతిక రంగాన్ని ప్రజలలో , యువకులలో ప్రభుత్వ పరంగా ప్రవేశ పెడుతూ ప్రజా పాలన చేస్తూ ఒక దిక్కు రైతులను మరొక దిక్కు నిరుద్యోగ యువకులను కార్మిక కర్షకులను పేద వర్గాల ప్రజల కోసం ఆనాడు ఇందిరా గాంధీ కన్నా కళలను సోనియా రాహుల్ గాంధీ నేతృత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేస్తూ చేస్తున్న పరి పాలన ది ప్రజలందరి ఆధార్ అభిమానాలను చురగొంటున్నారని తెలిపారు.

# విద్యార్థులే దేశ భవిష్యత్తు.. క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

● కొత్త విద్యా సంవత్సరాన్ని ప్రారంభిస్తున్న విద్యార్థులకు గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి శుభాకాంక్షలు.




**కొండాపూర్,జూన్ 15 (ప్రజావాణి):** కొత్త విద్యా సంవత్సరాన్ని ప్రారంభిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులకు గుంతపల్లి గ్రామ సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భక్తి, శ్రద్ధ, క్రమశిక్షణ తో విద్యాభ్యాసం కొనసాగిస్తూ ఉపాధ్యాయులను గౌరవించి, లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తని పేర్కొన్న ఆయన, ప్రతి విద్యార్థి విద్యతో పాటు మంచి విలువలు అలవర్చుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి నాణ్యమైన విద్యను అందించా లని సూచించారు. పాఠశాలల్లో ఏవైనా సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పంచాయతీ వార్డు సభ్యులు శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలలో ఫీజు రాయితీ కల్పించండి

● వికారాబాద్ జిల్లా డీఈవో కు టిడబ్ల్యూజేఎఫ్ వినతి



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జూన్15:** వికారాబాద్ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరి పిల్లలకు పాఠశాల ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామచందర్,జిల్లా కార్యదర్శి షఫీ లు అన్నారు, సోమవారం వికారాబాద్ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్)ఆధ్వర్యంలో డిఇఓ అబ్దుల్ ఘనికి ఫీజు రాయితీ విషయమై వినతి పత్రం అందించారు,టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఇందుకు సంబంధించిన వివరాలను డి ఈ ఓ కు వివరించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టుల పిల్లలకు ప్రతి విద్యా సంవత్సరం మాదిరిగా ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను జిల్లా పరిధిలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇచ్చేలా తగు సూచనలతో ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిఇఓ వెంటనే తగు ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు, టీడబ్ల్యూజేఎఫ్ నాయకుల విజ్ఞప్తికి సానుకూల నిర్ణయం పట్ల టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకట్ రామ్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు భీంశప్ప, మురళీమోహన్ గుప్తా,ఆనంద్,జిల్లా సహాయ కార్యదర్శి చేన్ బసప్ప,హఫీజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# విలాసాగర్ గ్రామంలో టాస్క్‌ఫోర్స్ అధికారుల మెరుపుదాడులు

- 150 ట్రాక్టర్ల ఇసుక డంప్‌లు సీజ్.జమ్మికుంట మండలంలో పోలీసుల మెరుపు దాడి
- మూడు భారీ అక్రమ ఇసుక డంప్‌లు స్వాధీనం రెండు ట్రాక్టర్లు సీజ్
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలుసీపీ గౌష్ ఆలం



**జమ్మికుంట జూన్ 15 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు నిల్వలపై కరీంనగర్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారుపోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ బృందాలు సోమవారం జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాయిఈ దాడుల్లో భారీ మొత్తంలో అక్రమ ఇసుక నిల్వలు బయటపడటం కలకలం రేపింది టాస్క్‌ఫోర్స్ ఏసీపీ వాసాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన మూడు భారీ ఇసుక డంప్‌లను పోలీసులు గుర్తించారు. ఒక డంప్‌లో సుమారు 100 ట్రాక్టర్ లోడ్లు మిగిలిన రెండు డంప్‌లలో 50 ట్రాక్టర్ లోడ్ల ఇసుకను గుర్తించి సీజ్ చేశారు. అలాగే అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను కూడా పోలీసులు పట్టుకున్నారు స్వాధీనం చేసుకున్న మొత్తం 150 ట్రాక్టర్ల ఇసుక నిల్వలను వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల కోసం జమ్మికుంట పోలీసులకు అప్పగించారునిరంతర నిఘా కొనసాగుతుంది సీపీ గౌష్ ఆలం జిల్లా వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతుందని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు నిబంధనలను అతిక్రమిస్తూ ఇసుకను అక్రమంగా తరలించే వారిపై మైనింగ్ చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా వాహనాలను శాశ్వతంగా సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు అక్రమ రవాణాకు పాల్పడేవారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని జిల్లాలో ఇసుక మాఫియా కార్యకలాపాలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని సీపీ తెలిపారు

# సాయి రాజేశ్వరి కాలనీ ఫేజ్-1లో డ్రైనేజీ, రోడ్లు అధ్వానంగా మారిన దుస్థితి

● తక్షణమే చర్యలు తీసుకోవాలని అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ డిమాండ్



**అమీన్ పూర్, జూన్ 15(ప్రజావాణి) :** అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని సాయి రాజేశ్వరి కాలనీ ఫేజ్-1లో నెలకొన్న తీవ్ర డ్రైనేజీ సమస్యలు, అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు పనులపై అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌కు అసోసియేషన్ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. కాలనీలో గత కొన్ని నెలలుగా ప్రధాన రహదారి నిర్మాణ పనులు నిలిచిపోవడంతో పాటు, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని కాలనీవాసులు తెలిపారు. మురుగునీరు రోడ్లపై నిలిచిపోవడమే కాకుండా కొన్ని ప్రాంతాల్లో నేరుగా ఇళ్లలోకి ప్రవహిస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీనివల్ల దోమల వ్యాప్తి పెరిగి, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో పరిస్థితి మరింత దిగజారిందని కాలనీవాసులు వాపోయారు. రోడ్లన్నీ బురదమయంగా మారి నడిచేందుకు కూడా అనుకూలంగా లేకపోవడంతో మహిళలు,చిన్నారులు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భారీ వర్షాలు కురిస్తే కాలనీ పూర్తిగా జలమయమై,ఇళ్ల నుంచి బయటకు రావడం కూడా కష్టసాధ్యమయ్యే పరిస్థితి నెలకొనే అవకాశముందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు వెంటనే కాలనీని సందర్శించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించాలని అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ కోరింది. యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ లైన్ల మరమ్మతులు చేపట్టి, అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకుని కాలనీవాసులకు ఉపశమనం కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# అల్మాయిపేట్‌లో ఘనంగా "చాయ్ చస్కా" హోటల్ ప్రారంభం

**మన సమగ్ర ప్రజావాణి జూన్ 15 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** అందోల్ మండలంలోని అల్మాయిపేట్ గ్రామ సమీపంలో జాతీయ రహదారి (ఎన్‌హెచ్-161) ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన "చాయ్ చస్కా" హోటల్ ఘనంగా ప్రారంభమైంది. ఆధునిక సౌకర్యాలతో, కుటుంబ సమేతంగా భోజనం చేయడానికి అనువైన వాతావరణంలో ఈ హోటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. హోటల్‌లో టీ, కాఫీతో పాటు వివిధ రకాల అల్పాహారాలు, వెజ్ మరియు నాన్‌వెజ్ వంటకాలు, బిర్యానీలు, ప్రత్యేక ఫుడ్ ఐటమ్స్ వినియోగదారులకు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రయాణికులకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఐ అనిల్ కుమార్,మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు )కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురోత్తం రెడ్డి, కౌన్సిలర్లు,కో ఆప్షన్ మెంబర్స్ జీషాన్, అక్బర్ కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అల్మాయిపేట్ ప్రాంతంలో కొత్త ఉపాధి అవకాశాలు కల్పించడం తో పాటు, ప్రయాణికులకు మెరుగైన ఆహార సదుపాయాలు అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.









# చిన్న ఎల్కిచెర్ల గ్రామ సర్పంచ్ గా ఆయన సేవలు ఎన్నటికి మరువలేనివి...

- గడిచిన ఐదు సంవత్సరాలు మొత్తం గ్రామాన్ని. తన కుటుంబంగా బావించి సేవ చేశారు
- మ్యాడమోని శేఖర్ అకాల మరణానికి నా ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నాను..
- ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి...



**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 15:** కొందుర్గు మండలంలోని చిన్న ఎలికిచర్ల మాజీ సర్పంచ్ మ్యాడమోని శేఖర్ నిన్న సాయంత్రం 5 గంటలకు అనారోగ్యంతో నేమ్స్ అకాల మరణం పట్ల ఆయన సన్నిహితులు. బంధువులు మరియు ఆ గ్రామమలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన గడిచిన ఐదు సంవత్సరాల పాలనను గుర్తు చేసుకుని గ్రామ ఆ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి లోనయ్యారు.. అయితే ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి. స్థానిక నాయకుల ద్వార ఈవిషయం తెలుసుకొని నేరుగా ఆ గ్రామానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులకి మనో ధైర్యం నింపారు మరియు వారి కుటుంబానికి ఆయన ప్రగాఢ దానబూతిని తెలిపారు మరి అలాగే ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని. మనసారా ఆకాంక్షించారు.. ఈ సందర్భంగా కొందర్గు మండల పార్టీ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,మాజీ జెడ్పిటిసి తనయుడు ఎదిరే రామకృష్ణ,మాజీ సర్పంచ్ ప్రేమ్ కుమార్,మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, ఈశ్వర్ రాజు, మంగులాల్ నాయక్,రవీందర్ గౌడ్, యాదయ్య, అనంత రాములు తదితరులు నివాళులు అర్పించారు...

# గంగన్నగూడ గ్రామంలో హై లెవెల్ బ్రిడ్జి ప్రారంభం

● గ్రామస్థుల దశాబ్దాల కల సాకారం: ఎమ్మెల్యే శంకర్‌కు కృతజ్ఞతలు

● గంగన్నగూడ గ్రామ ప్రజల దశాబ్దాల నాటి కల నెరవే రిందని గ్రామ సర్పంచ్ విక్రమ్ రెడ్డి, పీ ఏ సి ఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి తెలిపారు

**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 15 :** రూ. 1.25 కోట్ల హెచ్ఎండీఏ నిధులతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించిన సంద ర్భంగా గ్రామంలో ఆనందో త్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ఈ బ్రిడ్జి నిర్మాణంతో వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. గంగన్నగూడ గ్రామం నుంచి అనేక గ్రామాలకు రాకపోకలు కొనసాగుతున్నందున ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ఈ పనిని పూర్తి చేశామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొన్న ఆయన, నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నామని అన్నారు.





# మీ పత్రిక ప్రకటనను వార్తా శైలిలో ఇలా సిద్ధం చేయవచ్చు:

**● వెల్‌జర్ల రైతు వేదికలో నూతన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై అవగాహన సదస్సు**



**వెల్‌జర్ల, జూన్ 15(మన ప్రజావాణి ):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై రైతులు, ఎరువుల డీలర్లు మరియు వాలంటీర్లకు అవగాహన కల్పించేందుకు వెల్‌జర్ల రైతు వేదికలో సోమవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ, నూతన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండటంతో పాటు, ఎరువుల పంపిణీ మరింత పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో రైతులకు ఈ యాప్‌కు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం 1800-237-157 టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులో ఉంచినట్లు వివరించారు.అలాగే ప్రతి ఎరువుల డీలర్ దుకాణం వద్ద ఇద్దరు వాలంటీర్లను, ప్రతి గ్రామంలో ముగ్గురు వాలంటీర్లను నియమించి వారికి ప్రత్యేక శిక్షణ అందించినట్లు తెలిపారు. రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల సందేహాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు గోవర్ధన్, మహేందర్, ఎరువుల డీలర్లు, వాలంటీర్లు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.ఇది నేరుగా పత్రికలకు పంపే విధంగా సిద్ధంగా ఉంది.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం: ఆర్డీవో రవీందర్ రెడ్డి



**బాన్సువాడ, జూన్ 15:** బాన్సువాడ డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆర్డీవో ఎం. రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం బాన్సువాడ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వస్తున్నందున సంబంధిత అధికారులు వాటిని వెంటనే పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, ఆర్ఎంఓ డాక్టర్ సుజాత, నీటిపారుదల శాఖ ఏఈ నితిన్, ట్రాన్స్‌కో టెక్నికల్ ఏఈ ప్రశాంత్, మేనేజర్ మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత రఘు నాయక్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

- నివాసంలో కలిసి అభినందించిన కాంగ్రెస్ నాయకులు
- బాలరాజు గౌడ్, బాబు నాయక్, జాంగారి రవి, జంగయ్య హాజరు
- ప్రజా సేవలో మరింత రాణించాలని ఆకాంక్ష





**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 15:**షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘు నాయక్ గారి జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, షాద్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, వెల్‌జర్ల గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జాంగారి రవి తదితరులు పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పి. రఘు నాయక్ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేస్తున్న సేవలను నాయకులు కొనియాడారు..

# పేకాట రాయుళ్లు అరెస్ట్..



**నసురుల్లాబాద్ జూన్ 15 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల పరిధిలో సంగం గ్రామంలో సోమవారము పేకాట ఆడుతున్న ఐదు మందిని అరెస్టు చేశారు. పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో స్థానిక ఏఎస్ఐ గంగారం సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న ఐదు మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 3090 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్టు ఏఎస్ఐ తెలిపారు. ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్ఐ గంగారం హెచ్చరించారు.

# జిల్లా ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా పెంటనోళ్ళ నరసింహ మాదిగ నియామకం



**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 15:**రంగారెడ్డి జిల్లా స్థాయి ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామానికి చెందిన పెంటనోళ్ళ నరసింహ మాదిగ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామారావు గారికి చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది.పెంటనోళ్ల నరసింహ మాదిగ గారు ప్రస్తుతం మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో నడుస్తున్న MRPSఉద్యమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా పని చేయుచున్నారు. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా దళిత, గిరిజన, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక సామాజిక ఉద్యమాలను చేపట్టిన అనుభవం నరసింహ గారికి ఉంది.అంతేకాకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చేసిన చరిత్ర ఉన్నది.అందువల్లనే నరసింహ గారి సేవా దృక్పథం, దళిత గిరిజన ప్రజలతో ఉన్న అనుబంధం, అనేక సామాజిక కార్యక్రమాలను చేపట్టిన అనుభవం ఉన్న కారణంగా గుర్తించి జిల్లాస్థాయి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీలో సభ్యులుగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా పెంటనోళ్ళ నరసింహ మాదిగ మాట్లాడుతూ ఈ స్థాయి గుర్తింపు రావడానికి కారకులైన MRPS వ్యవస్థాపక అధ్యక్షులు ' పద్మశ్రీ ' మందకృష్ణ మాదిగ గారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై నమ్మకంతో , తన సేవను గుర్తించి ఈ అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి గారికి అలాగే షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామారావు గారికి కృతజ్ఞతలు తెలిపారు. దళిత గిరిజన వర్గాల సంక్షేమం కోసం వారిపై జరుగుతున్నటు వంటి దాడులు, దౌర్జన్యాలు, వివక్షత అణిచివేతలను నిరోధించడం కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుపైఅనిచిత వ్యాఖ్యలు మాట్లాడినకాంగ్రెస్ నాయకులుసంపత్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

- ఒక మంత్రిని విమర్శించే స్థాయి నీది కాదు సంపత్ గుర్తుంచుకో
- హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ కు సంపత్ పై ఫిర్యాదు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



**జమ్మికుంటజూన్ 15 (ప్రజావాణి)** హుజురాబాద్ పట్టణంలోనిమాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుపై కాంగ్రెస్ నాయకులు సంపత్ అనిచిత వ్యాఖ్యలు చేయడంను నిరసిస్తూ సోమవారం బిఆర్ఎస్ నాయకులు హుజురాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూతిప్పారపు సంపత్ తన పేరు కోసం ఎవరిపై పడితే వారిపై ఆరోపణలు చేయడం అలవాటని అన్నారు ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదని, ప్రజాసేవ చేస్తున్న హరీష్ రావుపై విమర్శలు చేయడం ఆరోపణలు చేయడం తగదనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మారెపల్లి సుశీల ముక్క రమేష్ బర్మా వత్ యాదగిరి నాయక్ అక్కినపల్లి శిరీష నాయకులు కొండ్ర నరేష్ విడపు అనురాగ్ తలకొక్కుల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# అందోల్ మండల్ పోతిరెడ్డిపల్లి గ్రామం లో మద్యపానం నిషేధం



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 15 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్ మండల్ పోతిరెడ్డి పల్లి గ్రామంలో గత కొంతకాలంగా (బెల్టు షాపులు మద్యం) విచ్చలవిడిగా అమ్మడం జరుగుతోంది. దాంతో స్కూల్ పక్కనే స్కూల్ పక్కనే షాపులు ఉండడం వలన మద్యం తాగి న్యూసెన్స్ చేయడం వలన స్కూల్ పిల్లలకు అలాగే గ్రామస్తులకు చాలా ఇబ్బందికరంగా ఉంది అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఈ విషయంపై ఈ విషయంపై గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి వెంటనే స్పందించి వార్డ్ మెంబర్ తో చర్చించి గ్రామ పెద్దలతో సలహా తీసుకోవడం జరిగింది మద్యం విషయంపై గ్రామ సభలో కూడా చర్చించడం జరిగింది దాంతో గ్రామస్తులు కూడా ఆమోదించడం జరిగింది ఇట్టి విషయంపై గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి ఉప సర్పంచ్ మరియువార్డ్ మెంబర్లు కలిసి పోతిరెడ్డిపల్లి గ్రామంలో మద్యపానం నిషేధంపై వినతి పత్రం ఎస్సై పాండు గారికి అందజేయడం జరిగింది

# తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆత్మీయ సమ్మేళనం

- ముఖ్య అతిథి రాష్ట్ర అధ్యక్షుడు తనుగుల జితేందర్ రావు



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 15 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**సంగారెడ్డిలో జరిగిన టీ వై జె ఎఫ్, తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు తనుగుల జితేందర్రావు మా పత్రిక విలేకరులకు యూనియన్ ఐడి కార్డ్స్, హెల్త్ కార్డు పంపిణీ చేసిన సందర్భంగా, ఆత్మీయంగా కలిసినా సాక్షి డిజిటల్ న్యూస్ (ప్రతినిధి జెల్ల భాగయ్య)

# డయాబెటిస్ వచ్చే ముందు చాలా మందిలో కనిపించే లక్షణాలు ఇవే..!



భారత్‌లో మధుమేహ బాధితుల సంఖ్య వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, ఈ వ్యాధి కారణంగా కీళ్లు, కండరాలు, నరాలపై ప్రభావం చూపే సమస్యలు కూడా ఎకండరాలు, కీళ్ల నొప్పులు..

కొంతమంది రోగుల్లో కీళ్ల నొప్పులు, భుజం బిగుసుకుపోవడం లేదా వేళ్ల కదలికల్లో ఇబ్బందులు మొదట కనిపించి, తరువాత పరీక్షల్లో మధుమేహం ఉన్నట్లు గుర్తిస్తున్నట్లు నిపుణులు వెల్లడిస్తున్నారు. అంటే కొన్ని సందర్భాల్లో ఆర్థోపెడిక్ సమస్యలే మధుమేహానికి తొలి హెచ్చరిక సంకేతాలుగా ఉంటున్నాయి. అధిక రక్త చక్కెర స్థాయిలు శరీరంలోని కణజాలాలను వేగంగా వృద్ధాప్యానికి గురిచేస్తాయి. దీనివల్ల కొల్లాజెన్ ఫైబర్లు మందంగా, గట్టిగా మారి టెండన్లు, లిగమెంట్ల వశ్యత తగ్గుతుంది. అలాగే రక్త ప్రసరణ తగ్గడం, స్వల్ప స్థాయి వాపు కొనసాగడం వల్ల ఫ్రోజెన్ షోల్డర్, ట్రిగ్గర్ ఫింగర్, టెండన్ సమస్యల ప్రమాదం పెరుగుతుంది. మధుమేహం నియంత్రణలో లేకపోతే కీళ్ల సమస్యల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంటుంది. ఎముకలు విరిగినప్పుడు మానడానికి ఎక్కువ సమయం పట్టడం, శస్త్రచికిత్సల తర్వాత ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం, కోలుకోవడంలో ఆలస్యం వంటి సమస్యలు కూడా అధికంగా కనిపిస్తాయని వైద్యులు చెబుతున్నారు.ఫ్రోజెన్ షోల్డర్..మధుమేహం ఉన్నవారిలో ఫ్రోజెన్ షోల్డర్ సమస్య సాధారణ జనాభాతో పోలిస్తే చాలా ఎక్కువగా కనిపిస్తుంది. అదే విధంగా ట్రిగ్గర్ ఫింగర్ కూడా మధుమేహ బాధితుల్లో అధికంగా నమోదవుతోంది. అంతేకాకుండా డయాబెటిక్ హ్యాండ్ సిండ్రోమ్, డుప్యూట్రెన్ కాంట్రాక్చర్ వంటి చేతి సమస్యలు, పాదాలు, మడమల కీళ్లను దెబ్బతీసే చార్కోట్ ఆర్థ్రోపతి వంటి తీవ్రమైన సమస్యలు కూడా మధుమేహంతో సంబంధం కలిగి ఉంటున్నాయి. టైప్-1 మధుమేహం ఉన్నవారిలో ఎముకల సాంద్రత తగ్గడం, టైప్-2 మధుమేహం ఉన్నవారిలో ఆస్టియోఆర్థ్రైటిస్ వేగంగా అభివృద్ధి చెందే ప్రమాదం కూడా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. భుజం నొప్పి, బిగుతు లేదా బలహీనత ఆరు వారాలకుపైగా కొనసాగితే నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులు సూచిస్తున్నారు.ఈ లక్షణాలు ఉంటే..ముఖ్యంగా రాత్రివేళల్లో నొప్పి పెరగడం, చేతి బలం తగ్గిపోవడం, వాపు లేదా ఎర్రబారడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. రక్త చక్కెర నియంత్రణ, క్రమం తప్పని వ్యాయామం, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం, పాదాల పరీక్షలు చేయించుకోవడం, ఫిజియోథెరపీ లేదా కదలికల వ్యాయామాలు చేయడం ద్వారా ఈ సమస్యలను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ముందుగానే గుర్తిస్తే చాలా సమస్యలకు ఫిజియోథెరపీ, ప్రత్యేక వ్యాయామాలు, ఇంజెక్షన్లు లేదా అవసరమైతే శస్త్రచికిత్స ద్వారా సమర్థవంతంగా చికిత్స చేయవచ్చని వారు చెబుతున్నారు.క్కువవుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా భుజం బిగుసుకుపోవడం (ఫ్రోజెన్ షోల్డర్), వేళ్లు లాక్ కావడం (ట్రిగ్గర్ ఫింగర్), కీళ్ల నొప్పులు, నరాల ఒత్తిడి వంటి సమస్యలు మధుమేహంతో సంబంధం కలిగి ఉంటాయని వారు చెబుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువకాలం నియంత్రణలో లేకపోతే శరీరంలోని కొల్లాజెన్, టెండన్లు, లిగమెంట్లు, నరాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. దీంతో నొప్పి, బిగుతు, కదలికల్లో ఇబ్బందులు వంటి సమస్యలు తలెత్తి జీవన నాణ్యతపై ప్రభావం చూపిస్తాయి. గతంలో వృద్ధుల్లో ఎక్కువగా కనిపించే ఫ్రోజెన్ షోల్డర్, టెండన్ సమస్యలు ఇప్పుడు 40 ఏళ్ల వయసు వారిలో కూడా కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. దీనికి ప్రధాన కారణంగా తక్కువ వయసులోనే మధుమేహం, ప్రీ-డయాబెటిస్ కేసులు పెరగడాన్ని పేర్కొంటున్నారు.

# చిన్న చిన్న విషయాలకే టెన్షన్ పడుతున్నారా.. ఈ 7 ట్రిక్స్‌తో యాంగ్జైటీని ఈజీగా తగ్గించుకోవచ్చు!

ప్రస్తుతం వేగంగా మారుతున్న లైఫ్‌స్టైల్‌లో చాలామందిని వేధిస్తున్న మానసిక సమస్య ఆందోళన పని ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు, ఒంటరితనం, భవిష్యత్తుపై భయం వంటి అనేక కారణాల వల్ల యువత ఎక్కువగా ఈ మానసిక సమస్య బారిన పడుతున్నారు. దీనివల్ల కొందరిలో చిన్న చిన్న విషయాలకే గుండెదడ, అసహనం, భయం, చిరాకు వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. అయితే దీనికి చికిత్స ఎలా అని పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 7 సులభమైన అలవాట్లను జీవితంలో భాగం చేసుకుంటే యాంగ్జైటీ నుంచి బయటపడవచ్చని సూచిస్తున్నారు.కారణాన్ని గుర్తించాలిదయాంగ్జైటీ నుంచి బయటపడాలంటే ముందుగా అది ఎందుకు వస్తుందో కారణం తెలుసుకోవాలి. చాలా సందర్భాల్లో మన మనసులో దాగి ఉన్న భయాలు, ఒత్తిడిలే ఆందోళనలకు కారణమవుతాయి. అందుకే ఏకాంతంగా కూర్చుని, మన అంతరాత్మతో మనమే మాట్లాడుకోవడం ద్వారా, కుటుంబసభ్యులు లేదా స్నేహితులతో చర్చించడం ద్వారా యాంగ్జైటీ ఎందుకు వస్తుందో తెలుసుకోవచ్చు. కారణం తెలిస్తే సులభంగా దాని పరిష్కారం కనుగొనడం సాధ్యమవుతుంది.

కొత్త అలవాట్లు అలవరచుకోవాలి రెగ్యులర్‌గా ఒకే విధమైన లైఫ్‌స్టైల్ ఫాలో కావడం వల్ల మానసిక ఒత్తిడి ఎక్కువవుతుంది. అందుకే రోజువారీ పనుల్లో కొత్త అలవాట్లు అలవాటు చేసుకోవాలి. పుస్తకాలు చదవడం, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం, గార్డెనింగ్, మ్యూజిక్ వినడం వంటి పనులు చేయడం ద్వారా మనసును బిజీగా ఉంచితే.. ఆందోళన ఆటోమేటిగ్గా దూరమవుతుంది.సన్నిహితులతో మాట్లాడాలి యాంగ్జైటీ ఉన్నవారు చాలాసార్లు ఇతరుల నుంచి దూరంగా ఒంటరిగా ఉండాలని భావిస్తారు. దీనివల్ల సమస్య దూరం కాకపోగా.. మరింత పెరుగుతుంది. కాబట్టి కుటుంబసభ్యులు, స్నేహితులు, సహోద్యోగులతో మనసు విప్పి మాట్లాడాలి. బాధలను పంచుకోవాలి. అలా ఇతరులతో కలిసిమెలిసి ఉండటం వల్ల ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత పెరుగుతుంది.సెల్ఫ్ కేర్‌కు ప్రాధాన్యమివ్వాలి ఇతరుల కోసం మాత్రమే ఆలోచిస్తూ చాలామంది తమ అవసరాలను పట్టించుకోరు. అలాంటి వారు తమ కోసం కూడా కొంత సమయాన్ని కేటాయించాలి. ఇష్టమైన పాటలు వినడం, నచ్చిన ఆహారం తినడం, చిన్న విరామాలు తీసుకోవడం, చర్మ సంరక్షణ వంటి పనులు చేస్తే మానసిక ఉల్లాసం పెరుగుతుంది.

డీప్ బ్రీతింగ్ ఆందోళన ఎక్కువైనప్పుడు ప్రశాంతంగా కూర్చొని, గట్టిగా శ్వాస తీసుకోవాలి. ఊపిరి బలంగా పీల్చుకుని, కొన్ని సెకండ్ల పాటు ఆపేయాలి. ఆ తర్వాత మెల్లిగా బయటకు వదలాలి. ఇలా చేయడం వల్ల నాడీ వ్యవస్థ ఉత్తేజితమవుతుంది.

# ట్రీ కట్టింగ్ పనుల నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**షాద్‌నగర్, జూన్ 15(మన ప్రజావాణి ):** 33 కేవీ/11 కేవీ షాద్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని సోలీపూర్ ఫీడర్ మరియు నాగులపల్లి AGL ఫీడర్‌లలో ట్రీ కట్టింగ్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో రేపు (16-06-2026, మంగళవారం) ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.ఈ విద్యుత్ అంతరాయం నాగులపల్లి (AGL), రాసమల్లగూడెం, సోలీపూర్, సాయిబాలాజీ టౌన్‌షిప్, ఏబీ కాంప్లెక్స్, ఏబీ విల్లాస్, డ్రీమ్‌ల్యాండ్ కాలనీ ప్రాంతాల్లో అమలులో ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ నిర్వహణ పనులు సజావుగా పూర్తయ్యేందుకు వినియోగదారులు సహకరించాలని షాద్‌నగర్ విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ (ఏ. ఈ ) కోరారు.-- ఏఈ, షాద్‌నగర్, టీజీఎస్పీడీసీఎల్

# చెన్నారావుపేటలో వృద్ధుల సంక్షేమ సంఘం ర్యాలీ



**చెన్నారావుపేట జూన్ 15 ప్రజావాణి** ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య కవి నేతృత్వంలో నిర్వహించిన ఈ ర్యాలీ అనంతరం సర్పంచ్ శ్వేత కృష్ణ చైతన్య రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వృద్ధుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు వరంగంటి మల్లయ్య, కుమారస్వామి, చందుల కృష్ణమూర్తి, కంది నారాయణరెడ్డి, ముత్యం సాంబయ్య, గట్ల కృష్ణ, బిక్షపతి, సిద్ధ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం ,
జూన్ 16, 2026
ప్రజావాణి తెలుగు దైలీ
12

# వెంకటేశ్, కళ్యాణ్ రామ్ కాంబో

## మరో సినిమా ప్లాన్ చేస్తున్న అనిల్ రావిపూడి

టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి మరో భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ముఖ్యంగా సంక్రాంతి సీజన్‌లో ఆయన సినిమాలకు ప్రత్యేక క్రేజ్ ఏర్పడింది. 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వరప్రసాద్ గారు' వంటి వరుస విజయాల తర్వాత అనిల్ రావిపూడి ఇప్పుడు విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్‌లతో కలిసి ఓ క్రేజీ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే వెంకటేష్‌తో 'ఎఫ్2', 'ఎఫ్3' వంటి విజయవంతమైన చిత్రాలు అందించిన అనిల్, కళ్యాణ్ రామ్‌తో తన తొలి చిత్రం 'పటాస్' ద్వారా సూపర్ హిట్ అందుకున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరు హీరోలను ఒకే సినిమాలో చూపించబోతుండటంతో ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇప్పటికే పూర్తయ్యాయి. ప్రీ-ప్రొడక్షన్ పనులు కూడా దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయని సమాచారం. పూర్తి స్థాయి యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా టైటిల్‌కు సంబంధించి ఆసక్తికరమైన ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. పండుగ వాతావరణం, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీకి సరిపోయేలా ఈ చిత్రానికి 'సంక్రాంతి సరుకు' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ టైటిల్ మాస్, ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉంటే, ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'సింగ్ గీతం' గోల్డెన్ బ్లాక్‌బస్టర్ ఈవెంట్‌లో అనిల్ రావిపూడి చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్‌గా మారాయి. ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన ఈ చిత్ర విజయోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, నిర్మాత నాగ్ అశ్విన్‌పై ప్రశంసలు కురిపించారు. సాధారణంగా మేము ట్రైలర్లు, ప్రమోషన్లతో సినిమాపై హైప్ క్రియేట్ చేయడానికి చాలా కష్టపడతాం. కానీ నాగ్ అశ్విన్ మాత్రం ట్రైలర్ లేకుండానే సినిమాను విడుదల చేసి విజయం సాధించారు. ఆ ఫార్ములా నాకు బాగా నచ్చింది. ఇకపై నా సినిమాలకు కూడా ట్రైలర్లు కట్ చేయను అంటూ సరదాగా వ్యాఖ్యానించారు.




# కరుప్ప విజయంతో మరింత బిజీగా త్రిష

## రెమ్యునరేషన్ కూడా పెంచినట్లు టాక్

సౌత్ సినీ ఇండస్ట్రీలో రెండు దశాబ్దాలకు పైగా తన స్టార్‌డమ్‌ను నిలబెట్టుకున్న హీరోయిన్ త్రిష మరోసారి వార్తల్లో నిలిచారు. ప్రస్తుతం ఆమె రెమ్యూనరేషన్‌కు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వరుస విజయాలతో కెరీర్‌లో మళ్లీ బిజీ అయిన త్రిష, కొత్త సినిమాల కోసం తన పారితోషికాన్ని పెంచినట్లు సినీవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. త్రిష కెరీర్‌ను పరిశీలిస్తే ఎన్నో విజయాలతో పాటు కొన్ని పరాజయాలు కూడా ఎదురయ్యాయి. అయితే ప్రతిసారి చిన్న విరామం తర్వాత ఆమె మరింత బలంగా తిరిగి వచ్చి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇదే కారణంగా ఆమెను సౌత్ ఇండస్ట్రీలో అత్యంత నిలకడైన హీరోయిన్లలో ఒకరిగా భావిస్తారు. ఇటీవల కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాలు సాధించకపోయినా, తాజాగా కరుప్పు వంటి భారీ హిట్‌తో త్రిష మార్కెట్ మళ్లీ ఊపందుకుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఆమె కెరీర్‌లో మరో గోల్డెన్ ఫేజ్ నడుస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పెద్ద హీరోల సరసన అవకాశాలు రావడం, పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పెరగడం, ప్రేక్షకుల్లో ఇప్పటికీ మంచి ఆదరణ ఉండటం ఆమె క్రేజ్‌కు ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. యువ హీరోయిన్ల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ, తన అనుభవం, నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో త్రిష ప్రత్యేక స్థానాన్ని కొనసాగిస్తున్నారు. అందుకే నిర్మాతలు ఇప్పటికీ ఆమెను తమ ప్రాజెక్టుల్లో భాగం చేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని సమాచారం. ఇటీవల విడుదలైన కరుప్పు చిత్రం విజయంతో త్రిషకు కొత్త అవకాశాలు మరింత పెరిగినట్లు టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి రూపొందే ద్విభాషా చిత్రాల కోసం ఆమెను సంప్రదిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే త్రిష తన రెమ్యూనరేషన్‌ను కూడా పెంచినట్లు వార్తలు వెలువడుతున్నాయి. మరోవైపు త్రిష చేతిలో ఇప్పటికే పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగు, తమిళంతో పాటు ఇతర దక్షిణాది భాషల నుంచి కూడా అవకాశాలు వస్తున్నాయి.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న విజయ్-రష్మిక..

## విద్యార్థులకు అండగా కొత్త దంపతులు

స్టార్ దంపతులు విజయ్ దేవరకొండ, రష్మిక మందణ్ణ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. తాము ప్రకటించినట్టుగానే సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విజయ్ తండ్రి జన్మించిన తెలంగాణలోని అచ్చంపేట మండలంలోని 9, 10వ తరగతి విద్యార్థులకు అండగా నిలుస్తున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని విజయ్ దేవరకొండ స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

ఈ మేరకు విజయ్ తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. "మా నాన్న పుట్టిన చిన్న పల్లె తుమ్మనపేటకు బయలుదేరాం. ఈ ఏడాది ఫిబ్రవరిలో నేను, రష్మిక మా ఒక చిన్న కలను ప్రకటించాం. అచ్చంపేట మండలంలోని 9, 10 తరగతుల విద్యార్థులను ప్రోత్సహించాలన్నదే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. విజయ్ పోస్ట్‌ను రష్మిక రీషేర్ చేస్తూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉదయ్‌పూర్‌లో వివాహ బంధంతో ఒక్కటైన ఈ జంట, 'దేవరకొండ ఫౌండేషన్' ద్వారా తుమ్మనపేటలోని 44 ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వ తరగతి చదివే విద్యార్థులకు విద్యా సహాయం అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఫీజులు చెల్లించడం, వారికి అవసరమైన నోట్‌బుక్స్, ఇతర స్టడీ మెటీరియల్‌ను అందించనున్నారు. తద్వారా తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడంతో పాటు ఆర్థిక కారణాలతో చదువు మధ్యలో ఆగిపోకుండా చూడాలన్నది వీరి సంకల్పం.

ఇక సినిమాల విషయానికొస్తే, వివాహం తర్వాత విజయ్, రష్మిక తొలిసారిగా 'రణబాలి' అనే పీరియడ్ డ్రామా చిత్రంలో కలిసి నటిస్తున్నారు. గతంలో 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించిన ఈ జంటకు, 'రణబాలి' మూడో చిత్రం కానుంది. 1850ల నాటి చారిత్రక వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. చరిత్ర పుస్తకాల్లో నమోదుకాని, బ్రిటిష్ వారు తప్పుగా ప్రచారం చేసిన కొన్ని కీలక సంఘటనల ఆధారంగా ఈ చిత్రం కథ సాగుతుందని సమాచారం.



# కర్నూలులో నాగబంధం యూనిట్ సందడి




కర్నూలు నగరంలో నాగబంధం చిత్ర బృందం సందడి చేసింది. కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద అనంత పద్మనాభ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి ఈ సినిమా ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హీరో విరాట్ కర్ణ, హీరోయిన్ నభా నటేష్, కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు పాల్గొన్నారు. సినిమా ప్రమోషన్‌ను కర్నూలు నుంచి ప్రారంభించడం సంతోషంగా ఉందని సినీనటులు తెలిపారు. యువతకు పురాణ కథలు, దేవాలయాల గురించి సినిమాలో చూపించామన్నారు. జులై 3వ తేదీన ఈ చిత్రం విడుదలవుతుందని, అందరూ ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా కొండారెడ్డి బురుజు వద్ద హీరోయిన్ డ్యాన్స్‌తో సందడి చేశారు.

# సల్మాన్‌తో రాజ్ నిడుమోరు చిత్రం



'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' వంటి సూపర్ హిట్ సిరీస్‌లకు దర్శకత్వం వహించిన రాజ్ నిడిమోరు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ సినిమాకు సిద్ధమవుతున్నారు. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో రాజ్ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. 'ఒక హాలీవుడ్ సినిమా స్క్రిప్ట్ ఇప్పుడే మొదలైంది, అది ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉంది. మరో సిరీస్ కూడా అభివృద్ధి దశలో ఉంది. మా హిందీ సినిమా నిర్మాణం త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను దృష్టిలోపెట్టుకొని, భారీ బడ్జెట్‌తో ఈ సూపర్ సినిమా రూపొందిస్తున్నారు. అక్టోబర్‌లో ఈ షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తారని సమాచారం. అయితే ఈ విషయంపై ఇంకా స్పష్టత రాలేదు.

గతంలోనూ ఈ సినిమా గురించి వార్తలు ప్రచారమయ్యాయి. ఈ చిత్రంలో రాజ్ భార్య సమంత హీరోయిన్‌గా నటించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అయితే, వాటిని రాజ్ సన్నిహిత వర్గాలు కొట్టిపారేశాయి. ఇక, సల్మాన్ ప్రస్తుతం దర్శకుడు వంశీ పైడిపల్లి, నిర్మాత దిల్‌రాజు కాంబినేషన్‌లో వస్తున్న మూవీలో షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.



# ప్రాణం పోతున్నట్టు ఉంది..

## ఎమోషనల్ పోస్ట్ పంచుకున్న మృణాల్!

సినీ సెలబ్రిటీలు నిత్యం షూటింగ్ లతో బిజీగా గడిపేస్తూ తల మునకలవుతున్న విషయం అందరికీ తెలిసిందే. అందుకే తమ సినిమాల షూటింగ్స్ నుండి కాస్త విరామం దొరికిందంటే చాలు తమకు ఇష్టమైన ప్రదేశానికి వెళ్ళిపోయి ఎంజాయ్ చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే ఒక హీరోయిన్ కొంతకాలం అక్కడే గడిపింది. తన మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంది. ఇప్పుడు ఆ సిటీ నుంచి వదిలి వస్తుంటే నా ప్రాణం పోతున్నట్టు ఉంది అంటూ ఎమోషనల్ అయ్యింది. ఆమె ఎవరో కాదు సీతామహాలక్ష్మి అలియాస్ మృణాల్ ఠాకూర్ఇటీవల వరుణ్ ధావన్ , పూజా హెగ్డే లతో కలిసి నటించిన హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది మృణాల్ ఠాకూర్ . ఇన్ని రోజులు ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా బిజీగా మారిన ఈమె.. కొన్ని రోజుల క్రితం చికాగోకి వెళ్ళింది. అక్కడ కూడా సందడి చేసింది. ఎంతో ఎంజాయ్ చేసింది. విదేశీ వీధిలో చిట్టి పొట్టి బట్టలతో గ్లామర్ లుక్కులో కనిపించి ప్రేక్షకులను, నెటిజన్లను ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు అక్కడినుంచి ఇండియాకి వస్తున్న నేపథ్యంలో అక్కడ ఎంజాయ్ చేసిన మధుర జ్ఞాపకాలను ఫోటోల రూపంలో బంధించి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసింది ఈ ముద్దుగుమ్మ.బ్యాగులు మొత్తం సర్దేశాను.. ఇక ఈ సిటీని వదిలే సమయం వచ్చింది. నిజం చెప్పాలంటే ప్రాణం పోతున్నట్టు ఉంది అంటూ ఏడుస్తున్న ఎమోజిని షేర్ చేసింది. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వైరల్ అవుతున్న ఫోటోలు పంచుకున్న క్యాప్షన్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఆ సిటీ మీకు అంత నచ్చిందా అంటూ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికి అయితే మృణాల్ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇక ఇందులో ఈమె గ్లామర్ లుక్ తో ప్రేక్షకులను కట్టిపడేసింది. గ్లామర్ లుక్కులో విదేశీ వీధుల్లో తిరుగుతూ తెగ సందడి చేసింది. తనకు నచ్చిన ఫుడ్ తీసుకుంది. ఏది ఏమైనా మనకు నచ్చిన ప్రదేశాన్ని వదిలి వెళ్లాల్సి వస్తే ఎంత బాధ ఉంటుందో ప్రస్తుతం మృణాల్ కూడా అంతే బాధ అనుభవిస్తుంది అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com